THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 79 • హైదరాబాద్ 25 మార్చి, 1965 గురువారం 4 పేజీలు 7 పైసలు స్థాపితం: 1926 రి. నెం. H 92

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడిభాగం	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సుచాసింగ్‌ను అప్పగించేందుకు నేపాల్ హామీ

న్యూఢిల్లీ, మార్చి 24

నేపాల్ రాయబారి శ్రీ లూదునాథ ఖనల్ నేడు విదేశాంగశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ బి. కె. కపూర్‌ను కలిసి కైరాన్ హత్య కేసు ప్రధాన నిందితుడు సుచాసింగ్‌ను అప్పగించడానికి పంజాబ్ పోలీసులు దాన్ని విడదల చేయడానికి చర్యలు తమ ప్రభుత్వం గయికొనగలదని వాగ్దానం ఇచ్చారు. సుచాసింగ్‌ను జాగ్రత్తగా నిర్బంధంలో ఉంచేట్లు మిగిలిన అప్పగింపు చర్యలు తీసుకోబడనున్నట్లు నేపాల్ ప్రభుత్వం భారత రాయబారి శ్రీమన్నారాయణకు కూడా ఖాట్మాండులో హామీ ఇచ్చింది. పంతకు నల్గురిలో మరొకవ్యక్తి కూడా అరెస్టయినట్లు పంజాబ్ అధికారి తెలిపారు.

కేరళలో మళ్లీ రాష్ట్రపతి పాలనకై ప్రకటన జారీ

విశ్వవిద్యాలయాలచట్టం సవరణకు ప్రభుత్వ యోచన

రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

(గోలకొండ పత్రిక విశేషం)

హైదరాబాదు, మార్చి 24

విశ్వవిద్యాలయ చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, ఇందుకు సంబంధించిన ఒక బిల్లును వచ్చే సమావేశంలో ప్రతిపాదించటం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర అసెంబ్లీలో వెల్లడించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ టి. కె. ఆర్. శర్మ, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మరికొందరు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుడు స్వయం ప్రతిపత్తి కలిగియుండుటవలన విశ్వవిద్యాలయ విషయంలో అవసరమైనప్పుడు ప్రభుత్వం జోక్యంచేసుకొనకుండా కొన్ని ప్రతిబంధకాలు ఏర్పడుతున్నవని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఈ బిల్లు ఉద్దేశ్యాన్ని వివరిస్తూ ఉపాధ్యాయుని నియామకం ఛాన్సలర్ చేతిగేట్టు చూడాలనే విషయం కూడా ప్రభుత్వ యోచనలోఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు.

గత సంవత్సరం ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ గా ఉన్నట్టువంటి ప్రభుత్వ అధికారి అవదవినుండి తప్పుకొనవలెననే ఉద్దేశ్యాన్ని వ్యక్తపరిచిన విషయము ప్రభుత్వము దృష్టికి వచ్చినదా, అయితే అతను పదవికాలం ఉద్దేశ పడవలసి వచ్చిందని శ్రీ విశ్వేశ్వరరావు, శ్రీ వేమయ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈవిషయాలన్నీ ప్రభుత్వ దృష్టికి వచ్చాయనీ, తగు చర్యలు గైకొనబడుతున్నవని ముఖ్యమంత్రి తెలిపారు.

రిజిస్ట్రార్‌గా ఉన్నట్టువంటిఅధికారి అవదవినుండి తప్పుకొనేందుకు ప్రయత్నము చేయటానికిగల కారణాలను గురించి సమాచారము తెలుసుకొనేందుకు సభ్యులు ప్రయత్నించగా ఆ అధికారిప్రస్తుతంవిద్యాశాఖాకార్యదర్శి పదవిలోనేకొనసాగుతున్నారని మాత్రం ముఖ్యమంత్రి తెలిపారు. విశ్వవిద్యాలయ వ్యవహారాల విషయంలో ప్రభుత్వము: ఇంకా ఏనిర్ణయము గైకొననందున ఇప్పుడే వివరాలు తెలుపడం మంచిదికాదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

పట్టభద్రుల నియోజక వర్గమునుండి ఎన్నికలు

శ్రీవజ్రవేలుచెట్టి ప్రశ్నకు జవాబిస్తూ రిజిస్టర్ "గ్రాడ్యుయేట్స్" నియోజకవర్గమునుండి రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలనెనెట్టుకు ఎన్నుకొనబడే అభ్యర్థుల సంఖ్యను పెంచవలెనే ప్రతిపాదన ప్రభుత్వ ఆలోచనలో ఉన్నదని ముఖ్యమంత్రి చెల్లడించారు.

మూడు విశ్వవిద్యాలయాల సెనెట్స్‌కు సరిసమాన సంఖ్యలో అభ్యర్థులు ఎన్నుకొనబడేందుకు వీలుగా నియమావళి మార్చే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

మరొక అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ శాసనసభ శాసన మండలి మండి సెనేట్ ఎన్నుకొనబడే సభ్యుల సంఖ్య హెచ్చింపు విషయమూ ప్రభుత్వం పరిశీలించగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు

వియత్‌నామ్‌లో విషవాయు ప్రయోగం

అమెరికా చర్యకు పెకింగ్ విమర్శ

పెకింగ్, మార్చి 24

తమ ఓటమిని తప్పించుకునేందుకై అమెరికా విషవాయువును దక్షిణ వియత్‌నామ్‌లో ప్రయోగిస్తూ చాలా ఘాతుకమైన చర్యకు దిగుతున్నదని చైనా విమర్శించింది.

విషవాయువును ప్రయోగిస్తున్నానని యునైటెడ్ స్టేట్స్ అంగీకరించినదని ఇట్టి పనిని చేస్తున్న అమెరికాను పంచ రాజ్యాలన్నీ ఖండించాలని పెకింగ్ కోరింది.

ప్రధాని శ్రీ శాస్త్రి అమెరికా పర్యటన వివరాలు

సంప్రదింపులకై రాయబారి నెహ్రూ ఢిల్లీప్రయాణం

న్యూయార్క్, మార్చి 24

భారత ప్రధాని శ్రీ శాస్త్రి అమెరికా పర్యటన వివరాలు నిర్ధారించి కార్యక్రమం స్థిరపరిచేందుకు సంప్రదింపులకై భారతరాయబారి శ్రీ బి. కె. నెహ్రూ గత రాత్రి ఢిల్లీకి బయలుదేరారు.

శాస్త్రీజీ కార్యక్రమం ప్రకారం శ్రీ శాస్త్రి మొదట కెనడా వెళ్ళి అక్కడ నుండి విలియంబర్గుకు జూన్ 1వ తేదీ మరునాడు వాషింగ్టన్ చేరుతారని తెలుస్తున్నది. కేప్ కెనడినికూడా ఆయన సందర్శించవచ్చు.

ఏప్రిల్ నెలాఖరుకు పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ అమెరికా పర్యటనకు రానున్నాడు.

మచిలీపట్టణం రేవు అభివృద్ధి

నాలుగో ప్రణాళికలో రూ 48 లక్షుల కేటాయింపు

హైదరాబాదు, మార్చి 24

మచిలీపట్టణం రేవు అభివృద్ధికోసం నాలుగో ప్రణాళికలో రూ. 48 లక్షలు కేటాయించబడ్డాయని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఈరోజు అసెంబ్లీలో వెల్లడించారు.

డా॥ టి. వి. యస్. చలపతిరావు ప్రభుత్వ దృష్టిని ఆకర్షిస్తూ ప్రవేశపెట్టిన తీర్మానానికి సమాధానమిస్తూ రేవు అభివృద్ధికోసం వివిధ చర్యలు తీసుకోబడ్డాయని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

రష్యానుండి దిగుమతి చేసుకోబడ్డ ఒక డ్రెడ్జర్, ఒక జెట్టీగేన్ రష్యా సాంకేతిక నిపుణులు అమర్చి ఇచ్చారని, వాటితో పని కొందర్లోనే ప్రారంభమవుతుందని, అన్ని కాలాల్లో ఈ రేవులో ఎగు మతి-దిగుమతుల కార్యకార్యకలాపాలు సులభంగా జరుగుతాయని మంత్రి వివరించారు.

రాత్రుల్లో ఓడల్లోనికరుకులనుఎక్కించేందుకు వాటినుంచిదించేందుకుగాను ప్రత్యేకంగా రేవుదగ్గర ఫ్లడ్‌లైట్‌లను ఏర్పాటు చేశారని కూడా చెప్పారు

మే 2 న హిందూపూర్ ఉపఎన్నిక

హైదరాబాద్, మార్చి 24

హిందూపూర్ నియోజక వర్గమునుంచి ఆంధ్ర ప్రదేశ్ శాసన సభకు జరుగనున్న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ సంఘం తేదీలను నిర్ణయించింది. శ్రీ కె. రామకృష్ణారెడ్డి మరణించడం వల్ల ఈ ఖాళీ ఏర్పడింది. నామినేషన్ల స్వీకరణకు గడువు తేదీ ఏప్రిల్ 6, నామినేషన్‌ల పరిశీలన ఏప్రిల్ 8, నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు తేదీ ఏప్రిల్ 12. అవసరమైతే పోలింగు మే 2.

అరవిందాశ్రమం

న్యూఢిల్లీ, మార్చి 24

గతఫిబ్రవరి 11,12 తేదీలందు పాండిచేరిలోని అరవిందాశ్రమముపై జరిగిన దాడినిగూర్చి ఉన్నతస్థాయిలో విచారణ జరిపించుటకు ప్రధాని లాల్ బహదుర్ శాస్త్రి హామీ ఇచ్చారు.

సోషలిస్టునాయకుని నిరాహారదీక్ష

లక్నో, మార్చి 24

యు.పి. ఉపాధ్యాయుల కోర్కెల పట్ల సంతోషం అంగీకరించి యుటకు వలయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ నారాయణ్ కాల నిర్ణయం లేని నిరశనదీక్షను ప్రారంభించారు.

ప్రతిపక్షాల నిరసన

కొత్త అసెంబ్లీ రద్దు: లోకసభలో హోం మంత్రి శ్రీ నందా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 24

కేరళలో రాష్ట్రపతి పాలనను పొడిగిస్తూ నేడు ప్రకటన జారీఅయింది. రాష్ట్రపతి విధులను నిర్వహిస్తున్న ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ ప్రకటనపై సంతకం ఉంచారు. ఈ ప్రకటన గురించి లోకసభలో హోం మంత్రి శ్రీ నందా ఈ సాయంత్రము వెల్లడించారు

కేరళలో మంత్రివర్గము ఏర్పాటు చేయగలస్థితి ఏ పార్టీకిలేదని గవర్నర్ శ్రీ వి. వి. గిరి కేంద్రానికి నివేదిక అందజేసిన పర్యవసానముగా రాష్ట్రపతి పాలన పొడిగిస్తూ నేడు ప్రకటింపబడింది.

మధ్యంతర ఎన్నికల ద్వారా ఏర్పాటైన కేరళ శాసనసభ ఈ ప్రకటన ద్వారా రద్దుపరచబడింది. కేరళ శాసన సభ అధికారాలను కేంద్రపార్లమెంట్ నిర్వహిస్తుంది. ఈ కొత్త ప్రకటన వెల్వడడంతో 1964 సెప్టెంబరు 10న రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టబడ్డ కాలానికి ప్రకటన రద్దుపరిచారు.

ఈ అంశాన్ని లోకసభలో హోం మంత్రి శ్రీ నందా వెల్లడిస్తూ కేరళలో రాజ్యాంగపు 356 నిబంధన అవసరపరచాల్సిందిగా కేరళ గవర్నర్ తన నివేదికలో పలహా ఇచ్చినట్లు తెలియచేశారు. రాజ్యసభలో హోం వ్యవహార మంత్రి శ్రీ జె. ఎల్. నెహ్రూ ఈ విషయం ప్రకటించారు.

కేరళ రాష్ట్రం అవతరించిన తరువాత రాష్ట్రపతి పాలన సంభవించడం ఇది నాల్గోసారి.

ఉపరాష్ట్రపతి ప్రకటన, గవర్నర్ నివేదికల ప్రతులు ఉభయ సభల్లోమా ప్రతిపాదించారు.

అతివాద కమ్యూనిస్టులు ఏర్పాటు చేసే లేదా సిద్ధపరిచే ప్రభుత్వాన్ని తాము బలపరచలేమని అందుకు చేయూతనివ్వలేమని కేరళ కాంగ్రెస్, ముస్లిం లీగూ గవర్నరుకు స్పష్టపరిచినట్లు శ్రీ నందా నేడు తెలియజేశారు.

మూడేళ్లుగా గెల్చుకున్న మితవాద కమ్యూనిస్టు వర్గాన్ని గవర్నరు పిలిచి సమాలోచించలేదని కూడా శ్రీ నందా తెలిపారు.

ప్రజాధనమూడు లేని అసెంబ్లీకి పరిపాలనావసరాలిచ్చకుండా రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడంలో న్యాయాన్ని సవాల్ చేశారు. స్పీకర్ జవాబిస్తూ రాష్ట్రపతి పాలన పొడిగించడమే రాజ్యాంగ విరుద్ధమైతే ఆ విషయము న్యాయస్థానాల్లో తేలాల్సి వస్తుంది. పార్లమెంటు సమావేశమౌతున్నప్పుడు రాష్ట్రపతి ప్రకటనలు చేయరాదని ఏమీ నిషేధం లేదన్నారు కూడా.

శ్రీ ఎన్. జి. రంగా (స్వతంత్ర) రాష్ట్రపతి హోం మంత్రి రెండుసలహా ఇచ్చివచ్చి సభలో ఏవోచెప్పారనీ అది హోం మంత్రి దుస్సాహసర్తన అనీ విమర్శించారు. సమయం వచ్చినప్పుడు ఈ విమర్శలేనుకోవచ్చునని స్పీకరన్నారు.

ప్రతిపక్షాల నిరసన

లోకసభలో ఈ ప్రకటన వెల్లడించబడగానే కొందరు ప్రతిపక్ష సభ్యులు "సిగ్గుసిగ్గు" అని నినాదాలు చేశారు. ప్రభుత్వ నిర్ణయంలోనిరాజ్యాంగ వ్యవహారాలతో తనకు సంబంధములేదని స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ పేర్కొనగా ఎస్.ఎస్.సి. సభ్యుడు శ్రీ మధు లిమాయె సభనుండి వెళ్ళిపోయారు. పార్లమెంటు అభిప్రాయం గైకొనకుండా ప్రభుత్వం ఇట్టి నిర్ణయము ప్రకటించినందుకు మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హీరేన్ ముఖర్జీ విభ్రాంతిని వెల్లడించారు. రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేశ్ గుప్త ఈచర్య రాజ్యాంగపట్ల విచారకరమైన అక్రమం అని వ్యాఖ్యానించారు. ఎస్.ఎస్.పి. సభ్యుడు శ్రీ గౌరీ మహోహరి అనుచిత విధానాల ద్వారా ప్రభుత్వం ప్రజాస్వామ్యము గొంతు నులుముతున్నదన్నారు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె.ఎమ్. చాండీ ఒక ప్రకటన చేస్తూ యీ పరిస్థితులు కాంగ్రెసుకు ఇష్ట మైనవిగావనీ సుస్థిర ప్రభుత్వము

బిందుసారుని పాలరాతి విగ్రహం

శ్మశానభూమి తవ్వకాలలో వెల్లడి

ఫరీద్‌కోట, మార్చి 24

ఆలోకప్రకటకర్త తండ్రి బిందుసారునిదని భావించబడుతున్న ఒక పాలరాతి విగ్రహం ఇక్కడికి సమీపాన త్రవ్వకాల్లోసోమవారంనాడు బైటపడింది.

ఇక్కడికి 8 మైళ్ళ దూరానగల హిందెలీ అను గ్రామపు శ్మశాన భూమిలో ఈ విగ్రహం లభించింది. విగ్రహం సన్యాసి వేషంలో ఉన్న బిందుసారుని రూపిస్తున్నది.

శ్రీ ముదిరాజస్వామి నిరాహార దీక్ష విరమణ

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24

పోలీసుల జీత భత్యాల విషయమై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన అనంతరం 21 వ తేదీనుంచి అసమస్యపై నిరాహార దీక్ష సాగిస్తున్న శ్రీ ముదిరాజ స్వామి నేడు తన నిరాహార దీక్షను విరమించారు.

అంతకుముందు శాసన సభలో ఈ సమస్యపై ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన కాల్-ఎటెన్షన్ తీర్మానానికి ముఖ్యమంత్రి జవాబిస్తూ ప్రభుత్వోద్యోగుల జీత భత్యాల గురించి విభాగించే పోలీసుల జీత భత్యాల గురించిపూడా పరిశీలిస్తుందనిచెప్పారు.

మెట్లిగంజ్ లో తూర్పుపాకిస్తాన్ కాల్పుల విరమణ

17వ తేదీన ప్రారంభమైన కాల్పులు 22వ తేదీ ఒప్పందం ప్రకారం నిన్నసాయంత్రం నిలుపుదల

కలకత్తా, మార్చి 24

పశ్చిమ బెంగాల్‌లోని కూచి బిహార్ జిల్లా మెట్లిగంజ్ సబ్ డివిజనులో 17 వ తేదీ నుండి పాకిస్తాన్ దళాలు సాగిస్తున్న కాల్పులు విరమించబడినట్లు నేటి రాత్రి ఇక్కడికి వర్తమానము అందింది. ఖర్బారియా అను ప్రదేశంలో మాత్రం నేటి మధ్యాహ్నంవరకూ కాల్పులు సాగాయట, ఆ తర్వాత కాల్పులు విరమించబడినాయట.

యుద్ధ విరమణ గురించిన లాంఛనప్రాయ ప్రకటనకై పాకిస్తాన్ సైనిక అధికారి నుండి సందేశం నిమిత్తము భారత సరిహద్దు దళాల అధిపతి ఎదురు చూస్తున్నట్లు అధికారులవల్ల తెలియవచ్చింది.

పశ్చిమ బెంగాలీ ఆక్షేపణ

ఇటీవల ఒప్పుదల ప్రకటింపబడిన కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత కూడా పాకిస్తాన్ దళాలు భారత భూభాగం మీదికి నేటి ఉదయమువరకూ తమ కాల్పులను యథాప్రకారం విచక్షణా రహితంగా సాగిస్తున్నందుకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వము తీవ్ర ఆక్షేపణలను తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి పంపినట్లు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ శాసన సభలో ఈ ఉదయం ప్రకటించారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. గుప్త తూర్పు పాకిస్తాన్ ప్రధాని కార్యదర్శికి తంతి ద్వారా ఆక్షేపణ తెలుపుతూ తక్షణమే కాల్పుల విరమణకు పాకిస్తాన్ సైనికాధికారికి ఆదేశము ఇవ్వాల్సిందిగా కోరి కాల్పుల కొనసాగింపు దురదృష్టకరమన్నారు.

దక్షిణ తెరులారి వద్ద పాకిస్తాన్ భూభాగంలో పాక్ సేనల మోహరింపు అధికమైనట్లు తెలిసిందని కూడా శ్రీ సేన్ చెప్పారు. ఈ ప్రాంతంలో పరిస్థితిని ప్రభుత్వం జాగ్రత్తగా కనిపెడుతున్నదన్నారు.

పశ్చిమ బెంగాల్‌లోని కూచిబిహార్ జిల్లా మెట్లిగంజ్ సబ్‌డివిజన్‌లో ఎదురుగా పాక్ సేనలు కూడుకొని మార్చి 17 వ తేదీ తెల్లవారుజామున 8-30 నుండి కాల్పులు ప్రారంభించాయి. మార్చి 22 సాయంత్రం కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించబడింది కాని అది నేటి వరకూ అమలు పరచబడలేదన్నమాట.

ఇప్పటికి 9 అమెరికన్ విమానాల కూల్చివేత

ఉత్తర వీట్నాంపై నాల్గో రోజు దాడి విశేషాలు

మాస్కో, మార్చి 24

ఉత్తర వీట్నాంపై దాడికి వచ్చిన మూడు అమెరికా యుద్ధవిమానాలను నేడు కేంగ్‌లిన్ రాష్ట్రపు పశ్చిమప్రాంతంలో కూల్చివేసినట్లు టాస్ ప్రకటించింది. హనోయ్ నుండి అందిన వర్తమానం ప్రకారం గత నాల్గు దినాల్లో 9 అమెరికావిమానాలు కూల్చబడినట్లు టాస్ తెలిపింది.

ఈవేళ మళ్ళీ అమెరికన్ జెట్‌విమానాల సహాయంతో దక్షిణ వీట్నాం యుద్ధ విమానాలు ఉత్తరవీట్నాంలో 60 మైళ్ళ లోతట్టున గల రాడార్ స్థావరాలపై దాడి చేసినవి. అవి ఆ స్థావరాల్ని 90 పాళ్ళు నాశనం చేశాయట. ఈ దాడి సందర్భంగా ఈ విమానాలను యెదుర్కొన్న నాలుగు ఉత్తర వీట్నాం నౌకల్ని ముంచివేసినట్లు కూడా సైగాన్ నుండి వార్త తెలిసింది.

షేకబ్దుల్లాకు 35 వేలు విదేశీ ద్రవ్యం చెల్లింపు

విదేశాలలో "దుష్ప్రచార యాత్ర నిమిత్తం"

శ్రీనగర్, మార్చి 24

జమ్మూ-కాశ్మీర్ హోం మంత్రి శ్రీ ధార్ ఈ వేళ శాసన సభలో తన మంత్రిత్వశాఖ పద్దులపై మాట్లాడుతూ షేకబ్దుల్లా విదేశ యాత్రకు అనుమతి పత్రం మంజూరు చేయడం భారత ప్రభుత్వ ఔదార్యాన్ని బుజువుచేస్తుందన్నారు. అయితే ఆతనికి 35 వేలు విదేశీమారక ద్రవ్యము ఇచ్చినందుకు ఆయన విచారపడ్డారు.

షేకబ్దుల్లా విదేశాలకువెళ్ళి భారత వ్యతిరేక ప్రచారంచేస్తే ఏమీ ఫలితం లేదనీ ఫిజీ కూడా భారత శత్రువుగానే లండన్‌లో ప్రచారంచేస్తున్నాడనీ ఈదుష్ప్రచారంవల్ల ఆగిగే నష్టం లేదనీ శ్రీ ధార్ అన్నారు.

కార్పొరేషన్ నూతన సభ్యుడు శ్రీ జగదీశ్ ప్రసాద్

హైదరాబాద్, మార్చి 24

నిన్నజరిగిన పురపాలకసంఘ సర్వసభ్య సమావేశములో మేయర్ శ్రీ యమ్. ఆర్. శ్యామ్‌రావు నాంపల్లి కేంద్రంనుండి ఉపఎన్నికల్లో నూతనముగా ఎన్నికైన శ్రీజగదీశ్ ప్రసాదును ఆహ్వానించి మిగతా సభ్యులకు పరిచయం చేశారు.

విద్యుదీకరణ

హైదరాబాదు, మార్చి 24

కరీంనగర్ జిల్లా సిరిసిల్లాతాలూకా, పోతుగల్ గ్రామములో వ్యవసాయ, పారిశ్రామిక గృహావసరాల నిమిత్తం, విధిదీపాల నిమిత్తం రూ. 1,28,250ల ఖర్చుతో విద్యుచ్ఛక్తి సౌకర్యము కల్పించే ప్రతిపాదనకు విద్యుచ్ఛక్తి లోడ్డు చీఫ్ ఇంజనీరు అంగీకరించారు.

రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్షాల వాకౌట్

మంత్రి శ్రీ ఆలపాటిపై వచ్చిన హక్కుల తీర్మానంపట్ల స్పీకర్ రూలింగ్ అనంతరం

(గోలకొండ పత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 24

గృహనిర్మాణ, మున్సిపల్ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అసత్య ప్రకటనచేసి సభ్యులను తప్పుదారి పట్టించాలని ప్రయత్నించారని ఆరోపిస్తూ తేబడిన హక్కుల తీర్మానాన్ని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తోసిపుచ్చినందుకు నిరసనగా రాష్ట్ర అసెంబ్లీలో నేటి ఉదయము ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

వారిలో కమ్యూనిస్టులు స్వతంత్ర పార్టీ సభ్యులు, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఉన్నారు.

హక్కుల తీర్మానం కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రివెంకటేశ్వర్లు, స్వతంత్రపక్ష ఉపనాయకుడు శ్రీ రాజగోపాల్ నాయుడు, నేషనల్ డెమోక్రాట్స్ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, ప్రముఖ ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కలిసి ప్రతిపాదించారు. సంజీవరెడ్డినగర్‌లో 6 ఇళ్ళ కేటాయింపులకు సంబంధించి నోటిఫికేషన్ విషయంలో మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అసత్య ప్రకటన చేశారనీ ఆయన తెలిసి ఇష్టపూర్వకముగా ఈ తప్పు ప్రకటన చేశారని సభ్యులు ఆరోపించారు.

'ఈ ప్రివిలేజ్ మోషన్' ప్రతిపాదనకు అనుమతించటానికికానీ, దాని సభా హక్కుల సంఘం పరిశీలనకు పంపటానికికానీ, కనీస ఆధారాలేవీ తమకు కనుపించలేదని స్పీకర్ తమ రూలింగ్‌లో పేర్కొన్నారు. తమ రూలింగ్‌ను సమర్థించుకుంటూ స్పీకర్ రెండు సంఘటనలను కూడా ఉదహరించారు. లోక సభలో శ్రీ మావలంకర్, స్పీకరుగా ఉన్నప్పుడు ఆ తరువాత 1958 లోను ఇటువంటి సంఘటనలే జరిగాయని వారు పేర్కొన్నారు.

ఒకవేళ మంత్రి యిష్ట ప్రకారము అసత్య ప్రకటనలు చేసినప్పటికీ అవి సభా హక్కుకు భంగముకాదనే ఆ రెండు సంఘటనలలోను భావించటము జరిగినదనీ, అయితే, అలాచేసినందుకు మంత్రిప్రకటనలోని ఔచిత్యాన్ని సవాల్ చేయడమోలేక మరొకమార్గాన్ని అనుసరించడమో చేయాలి తప్ప సభా హక్కుల తీర్మానం ప్రతిపాదించ వీలులేదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

సభ్యుల ఆరోపణలకు ఇచ్చిన సమాధానంలో మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య పై ఆరు ఇళ్ళ కేటాయింపుమ గురించి తాము ప్రత్యేకముగా పేర్కొనలేదని అన్నారనీ, హారు జరలర్‌గా అన్ని కాలీల విషయము ప్రస్తావించినట్టు కూడా తెలియ జేశారని శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తమ రూలింగ్‌లో ఉదహరించారు.

ఒకవేళ ఒకక్షణంపాటు "మంత్రి అసత్య ప్రకటనే చేశారని మనం అనుకొన్నా అది సభాహక్కుల భంగమని భావించ వీలులేద" ని స్పీకరు స్పష్టీకరించారు.

సభ్యులు తమకు అందిన సమాచారముపై ఆధారపడి, యదార్థాలను పరిశీలించకనే కొన్ని సందర్భాలలో తొందరపాటు ప్రకటనలు చేయటం, మితిమీరిన ఉత్సాహంతో సభలో మాట్లాడటమువల్లనో అవాస్తవ ప్రకటనలు సభలో చేయటం కూడా సర్వసాధారణముగా జరుగుతూ ఉంటుందనీ, యిలాంటి ప్రతి సందర్భంలో హక్కుల తీర్మానాలు పట్టుకొని కూర్చొంటే ప్రజాస్వామ్యం పనిచేయటమే కష్టమని కూడా స్పీకరు అన్నారు.

రూలింగ్ అనంతరం, కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రివెంకటేశ్వర్లులేచి, "మంత్రి అసత్య ప్రకటన చేసినప్పటికి అది సభా హక్కుల భంగం కాదని అనటము అనుచితమనివాదించ పయత్నించగా స్పీకరు శ్రీ సుబ్బారెడ్డి అయనను వారించారు. తమవాదనను కొనసాగించ శ్రీ పిల్లలమర్రి పదేపదే యత్నించగా రూలింగ్ పై వ్యాఖ్యానము చేయకుండా తన స్థానములో కూర్చొనవలసిదని స్పీకరు వారికి రెండు మూడుసార్లు విజ్ఞాపన చేయగా యిలాంటి పరిస్థితులలో వాకౌటు చేయడంతప్ప గత్యంతరము లేదంటూ సభ నుండి బైటకువెళ్ళారు. వారి వెంట కమ్యూనిస్టు సభ్యులు స్వతంత్రపార్టీ, ఇండిపెండెంటుసభ్యులు కూడా వెళ్ళారు.

సత్యం "వధ"

ఈదళలో ఇండిపెండెంటు సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య లేచి "సత్యం వధ జరిగిపోతున్నదనే బాధగా ఉంది. అదిగో అక్కడే తమ వేదిక పైననే "సత్యమేవ జయతే" అని వుంది అంటూ- ఇలాగైతే ఈసభవలనగానీ, మేము మాట్లాడటంవలనగానీ ప్రయోజనమేమీ లేదు అని అన్నారు.

అవకాశము లేనందున తామేమీ చేయజాలమని స్పీకరు స్పష్టీకరించారు.

తమకు అందిన సమాచారంపైననే ఆధారపడి ప్రతిపక్ష సభ్యులు మాట్లాడే మాటలలో కూడా ఒక్కొక్క పరియాయం అసత్యాలు ఉండటం సహజమనీ, అంతమాత్రాన హక్కుల తీర్మానాలు పట్టుకొని కూర్చొంటే సభా కార్యక్రమాలు కొనసాగటమేకష్టమని స్పీకరు వక్కాణింతగా శ్రీ గోపాలకృష్ణయ్య కూడా సభ నుండి "వాకౌటు" చేశారు.

మూగ చెవిటి వారల ఆటల పోటీలు

మదురై, మార్చి 24

వాషింగ్టన్‌లో వచ్చేజూన్ జరిపాల్లో జరిగే ప్రపంచ మూగ చెవిటి నెలరల ఆటలపోటీలలో భారతదేశము వాల్గొనుటకు నిర్ణయించింది.

20 సంవత్సరాలుగా నిర్మిస్తున్న 30మైళ్ళ రహదారి!

హైదరాబాదు, మార్చి 24

మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు చిన్న పట్టణాల మధ్య 30 మైళ్ళరహదారి ఇరవై సంవత్సరాలనుంచి నిర్మాణంలోనే వుంది.

ఈ విషయాన్ని కాంగ్రెసుసభ్యుడు శ్రీ రంగదాసు నేడు శాసన సభలో వెల్లడించి, ఇది పూర్తిచేయటానికి వెంటనే చర్య తీసుకోవాలని కోరారు.

'గేరు' లేని కారు!

జాన్స్‌విగ్ (డాన్), మార్చి 24

ముందుతరాల్లో రాబోయే కార్లకు ఆక్షేధ్యనివుండదు. ఎంత వేగంతో నయినా, ఎలాంటి రోడ్లమీద నయినా, అవి నన్నని సెలయేరులా ప్రశాంతంగా పరుగులు తీస్తాయి.

ఇదొక పశ్చిమజర్మనీ శాస్త్రజ్ఞుని ఆశాభావం. తాను పూహించిన కార్లు పశ్చిమ జర్మనీ వీధుల్లో సగర్వంగా తిరగటానికి పదిసంవత్సరాలయినా పట్టదని వారి కథనం. జాన్స్‌విగ్‌లోని ఒకానొక సాంకేతిక కళాశాల నిర్వాహకులయిన ప్రొఫెసర్ డాక్టర్ ఎడ్వర్డు జస్టీ తెసంగతులను ఇటీవలనే ఎస్సెన్ నగరంలో జరిగిన విజ్ఞులగోష్ఠిలో ఘంటాపథంగా చెప్పారు.

చిల్లరవర్తకునికి శిక్ష, జరిమానా

నంగారెడ్డి, మార్చి 24

మెదక్ టవున్ డిప్యూటి తహసిల్దార్ శ్రీ కె. శంకరరావు శ్రీ బాడారి లచ్చయ్య అనే చిల్లరవర్తకుడు బియ్యాన్ని ఎక్కువధరకుఅమ్ముతున్నప్పుడు పట్టుకున్నారు. ఆ నేరానికిగాను మెదక్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఆ వర్తకునికి 200 రూపాయల జుర్మానా, 15 రోజుల కఠినకారాగార శిక్ష విధించారు.

డా॥ హాల్డేన్ కాయంతో పరిశోధనలు

శాసన సభలో ఆరోగ్య మంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 24

గత డిసెంబర్‌లో ప్రఖ్యాత జీవశాస్త్రవేత్త ప్రొఫెసర్ జె. బి. యస్. హాల్డేన్ క్యాన్సర్ వ్యాధిచే భువనేశ్వరులో మృతిచెందిన తర్వాత ఆయన మృతదేహాన్ని కాకినాడలోని రంగరాయ వైద్యకళాశాలలో సురక్షిత పరిచారు. ఆ మృతదేహంలోని విభిన్న అంగాలను వేరుచేసి పరిశోధనలు జరిపారు. ముఖ్యంగా చెవిలోని అంతర్భాగపు ఎముకనుమాత్రం (పెట్రోస్ బెపెరల్) మిషాగో విశ్వవిద్యాలయములోని ఎమిడీ వెస్ట్రన్ లేబరల్ లోన్ బాంక్ కేంద్రానికి ప్రత్యేక పరిశోధనార్థం పంపించారు.

భారతదేశంలో ఈ

రేపాల లక్ష్మీనృసింహ స్వామి ఉత్సవాలు

నవమవైజ్ఞానికమహాసభలుకూడా

(గోలకొండపత్రిక ప్రతినిధి)

సూర్యాపేట, మార్చి 24

నల్గొండ జిల్లా మహబూబ్‌నగర్ తాలూకా రేపాల గ్రామములో శ్రీ లక్ష్మీనృసింహ స్వామివారి ఉత్సవాలూ, తొమ్మిదవ వైజ్ఞానిక మహాసభలూ ఈనెల 12వతేదీనుండి నిన్నటి వరకూ సాగాయి. 19వ తేదీన జరిగిన రథోత్సవానికినిన్న జరిగినవసంతోత్సవానికి చుట్టుపట్టుగ్రామాలనుండి దాదాపు 10వేలమంది ప్రజలువచ్చితిరునాళ్ళలో పాల్గొన్నారు. సమీపాన ఉన్న శిరిపురం నుండి స్వామివారు రేపాల గ్రామానికి చేసిన ఉత్సవాల అనంతరము తిరిగి నేడు శిరిపురం చేరుకున్నారు రేపాల వద్దగల గట్టు మీద రామలింగేశ్వరాలయం, గట్టుమధ్యన శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి ఆలయం ఉన్నాయి. స్వామివారి సన్నిధిలో ఎల్లప్పుడూ ఒక దేవతాసర్పం ఉంటూ భక్తులకు దర్శనంకూడా ఇస్తుంటుంది, ఈ ఉత్సవాలసందర్భంగా జరిగిన వైజ్ఞానికసభలు కోదాడు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ కె. జితేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సరసింహులుగూడెం ఉన్నత పాఠశాల జగన్నాథపురం మాధ్యమికపాఠశాలల హర్షోత్సవంతో 17వ తేదీన ప్రారంభమయ్యాయి. నల్గొండజిల్లాపరిషద్అధ్యక్షులు శ్రీ అరుట్లలక్ష్మీనరసింహారెడ్డి ప్రారంభోపన్యాసమిస్తూ స్థానికముగా జరుగుతున్న విద్యాకృషిని అభినందించారు. హుజూర్‌నగర్ పంచాయత్ సమితి అధ్యక్షులు శ్రీ జి.ఎస్. రెడ్డి బహుమతి ప్రదానం చేశారు. శ్రీ బి. బాలకృష్ణకుమార్, శ్రీ సి. సత్యనారాయణరావు విద్యాభ్యుదయాన్ని గురించి ప్రసంగించారు. ఇతర ప్రదర్శనలతో పాటు నరసింహుని గూడెం ఉన్నతపాఠశాలవారివిచిత్రవేషధారణ జగన్నాథపురం మాధ్యమిక పాఠశాలవారు సమర్పించిన "అర్థాలుతెచ్చినఅనర్థాలు" అనునాటిక ప్రదర్శింపబడ్డాయి శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్ ధ్వన్యనుకరణ కార్యక్రమము కూడాజరిగింది.

19వ తేదీన ప్రఖ్యాత చలనచిత్ర దర్శకులు శ్రీ ఆదుర్తి సుబ్బారావుకు సన్మానంజరిగింది. సభకు శ్రీ పోటాటి సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింగరావు ప్రారంభోపన్యాసమిచ్చారు. శ్రీయుతులు ఎ.ఆర్. కృష్ణ వినిమారంగంసంపాదకుడు శ్రీ జి.వి.జి. కృష్ణ. శాసనసభ్యులు శ్రీ జి.సి. కొండయ్య శ్రీ ఆదుర్తి ప్రతిభా సాహసాల్ని గురించి వివరించారు అనంతరం శ్రీ వేంకటాచార్య చాణక్యపాత్రాభినయం చేశారు. ప్రభుత్వ పథకాలు మంచివైనా అధికారులలో నిజాయితీ లేనిస్తున్నందువల్ల ఆ పథకాల మేలు ప్రజలదాకా చేరడము లేదని తెలియజెప్పే "కొడిగట్టిన దీపాలు" (రచన: శ్రీ కె.ఎల్, నరసింహారావు) నాటకాన్ని రేపాల గ్రామవెలుగు నాట్యమండలివారు ప్రదర్శించారు

మరునాడు ముసగాలపరగణా రచయిత సంఘవార్షికోత్సవం అధ్యక్షులు శ్రీ చివటారి లక్ష్మీనరసింహాచార్యులు అధ్యక్షతన జరిగింది. ప్రజాసహాయముతో పరగణా రచయితల ఉత్తమ రచనలసంపుటిని వెలువరించాలన్న ఆశయము ఉన్నట్లు ఇందుకు ఎల్లరూ తోడ్పడాలనీ శ్రీ లక్ష్మీనరసింహాచార్యులు తెలిపారు. సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ పి.ఎస్.ఆర్. ఆంజనేయశాస్త్రి కవిత్వము కేవలము రసాత్మకంగా రాజాత్మకంగా ఉండేదివాలు పోయినందున ఈనాడు ప్రజాత్మకంగా మారుతున్న సమాజానికి జవజీవాలిచ్చిఎదురయ్యే సమస్యల పరిష్కారానికి సమాజాన్ని ఉద్బుద్ధంచేయవలసిన ప్రయోజనాత్మకయవిత్వం నూత్న విలువలతో రావలసిన అవసరాన్ని వస్తావిచారు. ఆ దృక్పథంతో వచ్చే కవితను సరళముగా హృదయంగా అవగాహనచేసుకోవాలన్నారు. శ్రీ రామ కవచం సత్యనారాయణ కవితాగోష్ఠిని ప్రారంభిస్తూ పరగణా రచయితలకృషిని సమాజోద్ధారక రచనలను వివరించారు. సంఘ కార్యదర్శి శ్రీ కోటసీతారామశర్మ నివేదిక సమర్పించారు. పిమ్మటబుర్రకథ, మునగాల జిల్లాపరిషత్ హైస్కూలువారి శ్రీ శ్రీనివాసనాట్యకళామండలి సమర్పించిన నాటిక నాటకాలు ప్రదర్శించబడ్డాయి

ఆదివారం ఉదయము మామిడ్యాపేట గీతాప్రేమ సంఘమువారి గీతాభజన జరిగింది. మధ్యాహ్నం వసంతోత్సవంతో ఉత్సవాలు ముగిశాయి.

చాంద్రమానోధి సంవత్సర ఫాల్గున కృష్ణఅష్టమిరా 8-24 మూల ప 12-11 ఉప 10-23 మొ: 12-11 వరకు పునః రాత్ర 11-1 మొ: 12-49 వరకు (శాలివాహన శకము: 4-1-1887) 25-3-1965 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

25-3-1965 గురువారము

సింహళ ఎన్నికలు

-:o:-

సింహళదేశపు ప్రజాప్రతినిధుల సభకు (పార్లమెంటుకు) జరిగిన యెన్నికల ఫలితాలు ప్రకటితమైనవి, మన పొరుగు దేశమైన సిలోనులో సుస్థిరమైన ప్రభుత్వము యేర్పడి ఆర్థిక అభివృద్ధి జరుగవలెనని కాంక్షించెడి మనకు యీ యెన్నికల ఫలితాలు ఆశాభంగమును కలిగించగలవు; యీఆశాభంగానికి, అసంతృప్తికి ప్రధానమైన కారణము మొన్నటి సిలోనుయెన్నికలలో యే రాజకీయ పక్షానికి గూడ సంపూర్ణమైన సంఖ్యాబలము లభించకపోవడమే. దాదాపు తొమ్మిది సంవత్సరాల పాటు మొదట కీర్తిశేషులు బండారునాయకే నాయకత్వంలోను తరువాత ఆయన సతీమణి శ్రీమతిసిరిమావోబండారునాయకే నాయకత్వములోను సింహళమును పాలించిన శ్రీలంక ఫ్రీడమ్ పార్టీ యీసారి యెన్నికలలో చాల స్థానాలను కోల్పోయి మైనారిటీ పార్టీగా రూపొందినది; ప్రభుత్వ స్థాపనలో శ్రీలంక ఫ్రీడమ్ పార్టీతో సహకరించిన లంక సమసమాజ్ పార్టీకి (మిస్టర్ పెరీరా నాయకత్వములో పనిచేయుచున్న ట్రాట్‌స్కీయిస్టుపక్షము) గూడ మొన్నటి యెన్నికలలో యిదివరకంటెతక్కువస్థానాలు లభ్యమైనవి.

తొమ్మిది సంవత్సరాల క్రిందట ప్రభుత్వాలను యేర్పరచి, తొమ్మిది సంవత్సరాల నుండి ప్రతిపక్షముగా పనిచేయుచున్న యునైటెడ్ నేషనల్ పార్టీ (అంకుల్ నెవ్యూ పార్టీగా ప్రసిద్ధి నొందినది) మిస్టర్ డడ్లీ సేనానాయకే నాయకత్వంలో యీ యెన్నికలందు అత్యధికమైన స్థానాలను సంపాదించినది; అన్ని పక్షాలకంటె యెక్కువ స్థానాలు లభించినప్పటికిని యునైటెడ్ నేషనల్ పార్టీకిగూడ ప్రభుత్వ స్థాపనకు అవసరమైన సంపూర్ణ సంఖ్యాబలములభ్యముకాలేదు. శ్రీమతి సిరిమావో బండారునాయకే ప్రభుత్వ పతనానికి కారణమైన మిస్టర్ డిసిల్వా వర్గము అయిదు స్థానాలను గెలుచుకొనగలిగినది. మిస్టర్ డిసిల్వా వర్గము మరికొందరు మిస్టర్ డడ్లీ సేనానాయకేను సమర్థించెడి అవకాశాలుకనుపించుచున్నవి, మొన్నటి సింహళ యెన్నికలఫలితాలలో స్వాతంత్ర్య ప్రియులకు మిక్కిలి సంతృప్తిని కలిగించెడి పరిణామము పెకింగ్ భక్తులకు కలిగిన తీవ్ర పరాజయము, యెట్టి ముసుగులేకుండా రెండు స్థానాలనుండిపోటీచేసిన యిద్దరు పెకింగ్ భక్తులు డిపాజిట్ కోల్పోయినారు; యితర పక్షాలలోచేరి ముసుగులు వేసుకొని పోటీచేసిన పెకింగ్ భక్తులకు గూడ పరాజయమే యెదురయినది.

శ్రీమతి బండారునాయకే నాయకత్వాన గల శ్రీ లంక ఫ్రీడమ్‌పార్టీ ప్రభుత్వము కమ్యూనిస్టుచైనా దురాక్రమణ ధోరణులపట్ల మెత్తనివైఖరిని అనుసరించి ఉండకపోయినచో బహుశః యీ యెన్నికల ఫలితాలు మరొకవిధముగా నుండెడివేమో! మొన్నటి యెన్నికలయందు శ్రీమతి సిరిమావో, మిస్టర్ డడ్లీ సేనానాయకేపక్షాల మధ్యనే తీవ్రమైన పోటీ జరిగినది. అభ్యుదయము కావలెనన్నచో తమకు ఓటివ్వవలెనని శ్రీమతి సిరిమావో, స్వాతంత్ర్యము కావలెనన్నచో తమకు ఓటివ్వవలెనని మిస్టర్ డడ్లీ సేనానాయకే ప్రచారముజరిపినారు. ప్రజలకు అన్నిటికంటెను ప్రధానమైనదేదో యెన్నికల ఫలితాలలో స్పష్టమైపోయినది. కమ్యూనిస్టుచైనా పంచమాంగదళాలు సిలోనులో విచ్చలవిడిగా విహరించుచున్న వను వార్తలు అనేము వెలువడినవి, యీ వార్తలు, కొంతవరకు పెకింగ్ భక్తులచర్యలు స్వాతంత్ర్యప్రియులైన సింహళ ప్రజలకు ఆందోళనను కలిగించి ఉండవచ్చును. మొత్తముమీద యెన్నికలు, ప్రభుత్వ స్థాపన సిలోను ప్రజల అంతరంగిక విషయము; మిస్టర్ డడ్లీ సేనానాయకే యితరుల సహాయముతో ప్రభుత్వమును స్థాపించవచ్చును. ఏవ్యక్తులు ప్రభుత్వమునుస్థాపించగలరన్నది మనకు ప్రధానమైన అంశము కాదు; మన పొరుగు దేశము, మిత్రదేశము అయిన సిలోనులో సుస్థిరమైన ప్రభుత్వము యేర్పడి ఆర్థిక అభివృద్ధిజరుగడమే మనకు కావలసినది; సుస్థిరమైన ప్రభుత్వము యేర్పడినచో సిలోనుతో మనకున్న ఒకేఒక సమస్యగూడ సంతృప్తికరముగా పరిష్కారం కాగలదు; సిలోనులోని భారతీయులభవిష్యత్తునుగూర్చి మార్పిడినిగూర్చి శ్రీమతి సిరిమావో, శ్రీశాస్త్రి కుదుర్చుకొనిన ఒడంబడికపట్ల సిలోనులో క్రొత్తగా యేర్పడనున్న ప్రభుత్వము యెట్టి వైఖరిని అవలంబించగలదో వేచి చూడవలసియుండును.

అఖిల భారత పాలఉత్పత్తి పోటీలు

గవర్నరుచే బహుమతి ప్రదానం

హైదరాబాద్, మార్చి 24

గోసంవర్ధన సమ్మేళనం ఆధ్వర్యాన ప్రదర్శన మైదానంలోనిన్న ఉదయం జరిగినసభలో అఖిలభారత పాలఉత్పత్తి పోటీలలో గెలుపొందినవారికి గవర్నరు శ్రీ పట్టంతానుపిళ్ళై "గోపాలరత్న" అవార్డును బహుమతులను ప్రదానం చేశారు.

అఖిల భారత ఖాదీ గ్రామోద్యోగ కమీషన్ అధ్యక్షులు శ్రీ యు. ఎన్. ఢేబరు, సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ ఢేబర్ ఈసాయంత్రము గవర్నర్‌ను కలిసి విమానంలో బయలుదేరి బొంబాయి వెళ్ళారు.

పాల ఉత్పత్తి పోటీల ఫలితాలు

నిన్నఉదయం బహుమతులుపొందిన అఖిల భారత పాల ఉత్పత్తిపోటీల విజేతలు వీరు:

శ్రీ సత్‌గురుహరిసింగ్ (పశుపోషణ వ్యవసాయ క్షేత్రం, హిస్సార్.)

హరియానా గోవునుండి 28.576 కిలోల పాల ఉత్పత్తి సాధించినందుకు రు. 5000 ప్రథమబహుమతి పొందారు.

ఆశం గోశాల (ఉర్లికంచిన్) గిర్ ఆవు నుండి 20.335 కిలోల పాలు సాధించినందుకు రు. 2000 బహుమతి; మూడో బహుమతిగా శ్రీ మోహన్ భాయ్ జయసింగ్‌భాయి పటేల్. (అనర్వా, అహమ్మదాబాదు)కు కంక్రెజ్ జాతి పశువు నుండి 18.326 కిలోల పాలు సాధించినందుకు 2 వేలు పొందారు. శ్రీ వల్లభమని రంగయ్య, (గుడ్ల వల్లేరు, కృష్ణా జిల్లా) ఒంగోలు ఆవునుండి 18.747 కిలోల పాలతో 2 వేలు బహుమతి, శ్రీ సత్‌గురుహరిసింగ్, (పశుపోషణ వ్యవసాయక్షేత్రం హిస్సార్). సాహివాల్ పశువుతో 25.705 కిలోల పాలతో 2 వేలుబహుమతి, మాలిక్ కిషన్‌లాల్ (తోహటక్) మురాగ్రి జాతి గేదెతో 22.090 కిలోల పాలతో 2 వేలు బహుమతి పొందారు.

అంతర్ రాష్ట్ర రూట్లపై నడిచే మోటారు శకటాలపై పన్ను

విధింపునకు తమ మంత్రాంగం ఆలోచిస్తున్నదని రాజ్ బహద్దుర్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి24

అంతర్ రాష్ట్ర రూట్లపై నడచే మోటార్ వాహనాలపై ఏకస్థాయి పన్నును ప్రవేశపెట్టే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కేంద్ర రవాణా మంత్రి రాజ్‌బహద్దుర్ తమ మంత్రిమండలికి సంబంధించిన పార్లమెంటు సభ్యుల సలహా కమిటీ సమావేశంలో తెలిపారు.

రెగ్యులర్ రూట్లపై పరస్పరము రాష్ట్రాల మధ్య నడచే మోటార్ శకటాలపై ఏకస్థాయి పన్నువిధింపు మద్రాసు, మైసూర్ మరియు మధ్యప్రదేశాల మధ్య తప్ప మిగతా దేశమంతటా అమలు పరచబడుతున్నదని గూడా శ్రీ రాజ్‌బహద్దుర్ ఈ సమావేశములో చెప్పారు. అంతర్ రాష్ట్ర రూట్లపై నడువబడే మోటార్ శకటాలు రవాణా చేయబడే సామగ్రి మరియు ప్రయాణీకులపై పన్నువిధింపు మరియు వసూలుకు పద్ధతులు రూపొందించుటకు పరిశీలించుటకు తమ మంత్రాంగము ఒక స్టడీ గ్రూపును ఏర్పరచినదని గూడా రాజ్‌బహద్దురు తెలిపారు.

అక్టోబర్ మాసం నుండి మద్రాస్-కాకినాడ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

విజయవాడ, మార్చి 24

అక్టోబర్ మాసం నుండి మద్రాసు-కాకినాడస్టేషన్లమధ్య ఎక్స్‌ప్రెస్ రైలు నడపవలెననే ప్రతిపాదన ఒకటి శాఖ అత్యంతశ్రద్ధతో పరిశీలనఆరుపుతున్నట్టు దక్షిణరైల్వే చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. రాజగోపాలన్ ఇక్కడ తెలియజేశారు.

ఈ ఎక్స్‌ప్రెస్ రైలును గుంటూరు, విజయవాడ, భీమవరం, నిడదవోలు మీదుగా నడపాలని ఆలోచిస్తున్నారు. ఈ ప్రాంతాల ప్రజలు ప్రస్తుతం మద్రాసువైపుగానీ, కాకినాడవైపుగానీ ఎక్స్‌ప్రెస్ రైలు లేనందున చాలా ఇబ్బంది పడుతున్నారు.

ఈ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభమైన తరువాత మద్రాస్--హౌరా ఎక్స్‌ప్రెస్ మెయిల్ వేగం హెచ్చించబడుతుంది,

---

శాయనిపల్లి గ్రామంలో కుటుంబనియంత్రణ శిబిరం నిర్వహణ

బిజినేపల్లి, మార్చి 24

భారత సేవక సమాజ్ ఆధ్వర్యమున లోక కార్యక్షేత్ర బిజినేపల్లి విభాగంలోని శాయనిపల్లి గ్రామములోయిటీవల కుటుంబనియంత్రణ శిబిరము శ్రీయుత మజీహరొద్దీన్ (ఆర్.డి.ఓ)చే ప్రారంభించబడినది. స్థానిక లోకకార్యక్షేత్రాధ్యక్షులు ప్రారంభోత్సవమున కధ్యక్షత వహించినారు. ఆర్. డి. ఓ. మాట్లాడుచూ మనకుటుంబములో సుఖప్రదమైన జీవితమును గడుపుటకు కొన్ని ముఖ్యవిషయములను తెలుపుచు ముగ్గురికంటె ఎక్కువ సంతానము కాకుండ "వెసెక్టమీ" ఆపరేషను చేయించుకొనుట ముఖ్యావసరమని నొక్కిచెప్పుచుతానుగూడ దానిని అమలులో (ఆపరేషను) పెట్టినానని, ఐతే తనకు శారీరకముగా ఎట్టిలోపము లేదని తేటతెల్లముగా శిబిరవాసులకు తెలియజేసినారు అధ్యక్షులు శ్రీ కె జనార్దనరెడ్డి కూడా ప్రసంగించారు.

లోక కార్యక్షేత్ర చీఫ్ ఆర్గనైజర్ శ్రీ పి. సత్యనారాయణ ధన్యవాదములు తెలుపుచు బిజ్జేపల్లిలోక కార్యక్షేత్రమునకు రెండు కుటుంబనియంత్రణ శిబిరములను కేటాయించినారని అందులో ఒకటి ఇక్కడ, రెండవది పాలెంగ్రామములో 25 వ తేదీ నుండి నడువగలమని తెలుపును లోక కార్యక్షేత్రములో జరుగుచున్న సదాచార పాత్రలు, బుర్రకథలలాంటి కార్యక్రమములను భారత సేవక సమాజ్ ఎట్లు నిర్వహించుచున్నదీ తెలిపినారు.

అవినీతి నిర్మూలనకృషి

హైదరాబాద్, మార్చి 24

బెంగుళూరులో భారత టెలిఫోన్‌ల పారిశ్రామిక సంస్థలో కొనుగోలుశాఖ ఉద్యోగి శ్రీ కె ఆర్. నరసింహమూర్తిని ఉద్యోగంనుండి బర్తరఫ్ చేశారు.

అధికారికంగా ఉపకారంచేసే దుకుగాను ఈయన ఒక బొంబాయి వ్యాపారిని 2600 రూపాయలు లంచం ఇవ్వవలసిందని కోరాడని ఆయనపై అభియోగం. దీనిని గురించి దేశీయాగమంత్రిత్వశాఖకు చెందిన కేంద్ర నేర పరిశోధకశాఖ దర్యాప్తు జరిపింది. ఆ దర్యాప్తులో అభియోగం ఋజువయినందున ఆయనను ఉద్యోగంలోంచి బర్తరఫ్ చేశారు.

"గోవధ భావ్యంకాదు"

షానవాజ్ ఖాన్ అభిప్రాయం

హైదరాబాద్, మార్చి 24

ప్రస్తుతం నగరములో జరుగుతున్న అఖిలభారత గోసంవర్ధన్ సమ్మేళన్ రెండురోజుల సమావేశం శ్రీయుయస్. ఢేబర్ అధ్యక్షతన ప్రారంభమైంది.

ఉదయం జరిగిన చర్చలలో కేంద్ర ఆరోగ్య మంత్రిణి శ్రీమతి సుశీలా నయ్యర్, కేంద్ర ఆహార-వ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్, శ్రీ వై.యస్. పేజ్, డా॥ పి. భట్టాచార్య, శ్రీ టి.యస్. పురి ఇంకా ఇతరులు ఈ చర్చలో పాల్గొన్నారు.

గేదెపాల కంటే ఆవుపాలలో పౌష్టికఆహారవిలువ అధికంగావుందని నిరువయోగమైన పాలు ఇవ్వని పశువులను ఏవిధముగా ఉపయోగించుకోవాలి అనే అంశంపై ఆమె ఉపన్యసించారు.

శ్రీ షానవాజ్‌ఖాన్ ప్రసంగిస్తున్నప్పుడు కుతూహలాన్ని రేకెత్తించే కొన్ని ప్రశ్నలు అడగబడ్డాయి. ముఖ్యముగా ఖాన్‌మహ్మదీయులయినందువల్ల మరి గోవధవిషయములో వారి అభిప్రాయమేమిటో తెలుపవలసిందని అడిగినపుడు ఆయన ఇలా సమాధానమిచ్చారు. ఈ విషయంలో వ్యక్తిగత అభిప్రాయాలున్నాయని. నిపుణులు శాస్త్రీయదృక్పథముతో ఏమిచెప్పినా ఈ దేశములో చివరికి ఒక్క పౌరునికి కూడా గోవధ అనేది అసమ్మతమైతే అలాంటి పని జరగకుండా వుండాలని ఆయన చెప్పారు.

ఆతర్వాత కొందరు ప్రతినిధులు ప్రసంగించారు. సమావేశం అప్పుడు నాలుగు భాగాలుగా విడిపోయింది. మొదటిఅంశం: దేశ ఆర్థిక స్థితిలో ఆవుస్థానం, పశుసంపదను శాస్త్రీయ మార్గాలద్వారా అభివృద్ధిపరచకపోవటము మొదలయినవి.

రెండోఅంశం-పాల సమృద్ధి కార్యక్రమంతో పాటు పశుసమృద్ధి కార్యక్రమాన్ని జతపర్చడం, దేశం మొత్తాన పాలధరఒకేస్థాయిలో వుండే విధానం. మూడో అంశం-గోశాలలు-పింజరుపోల్లు, నాలుగోఅంశం-దేశంలోని ఒక ప్రాంతము నుండి మరో ప్రాంతానికి ఎక్కువపాలిచ్చే పశువులను పారిశ్రామిక ప్రాంతాలకి మారుస్తుండడము, పశుగ్రాసాన్ని దిగుమతి చేసుకోడము వగైరా.

ఈ నాలుగు అంశాలపై నాలుగు విడినమావేశాలు సాయంత్రము 7 గంటల వరకు చర్చలు కొనసాగించాయి. రేపుజరిగే ముగింపు సభలో రాత్రి 10-15గంటలకు 500మంది ప్రతినిధులు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ నుండి 120మంది ప్రతినిధులు వున్నారు. గవర్నరు శ్రీ పట్టంతానుపిళ్ళై బహుమానాలు పంచిపెడతారు. "గోపాలరత" అవార్డుకూడా ఇస్తారు.

హృదయస్పందనను సరిచేసే పరికరం

లండన్, మార్చి 24

హృదయకోశవ్యాధుల వల్ల బాధపడే రోగుల గుండెలు పూర్తిగా ఆగిపోకుండా చేయడము యీ రోజులలో సుసాధ్యమే. "ఎలెక్ట్రానిక్ పేస్‌మేకర్" అనే పరికరము ఇందుకు ఉపయోగపడుతుంది. హృదయకోశకండరము ఎప్పుడూ సంకోచంచెంది గుండె సరిగ్గా కొట్టుకునేట్టు చేస్తుంది ఈ పరికరము. రోగి వెంటనే ఉచుకోవచ్చు ఈపరికరాన్ని. లేదా ఇప్పుడు తయారవుతున్న చిన్నపరికరాన్ని రోగిశరీరంలోనే అమర్చవచ్చు-శరీరావయవాలలో ఒకటిగా పనిచేస్తుంది. అట్లా అమర్చితే హాయిగా పనిచేసుకుంటూ తన శరీరంలో ఒకపరికరం ఉన్నదనే సంగతినే మరచిపోతాడు రోగి. పరికరము నుంచి సన్నటి తీగెలు హృదయకోశానికి పోయి కండరాన్ని కుంచింపచేస్తయ్. ఎలెక్ట్రోడ్స్‌పనిచేసే సన్నటిగొట్టాలుపనాయముతో కూడా గుండెసరిగ్గా పనిచేసేట్టు చేయవచ్చు.

బలహీనమైనగుండెకాక ఎక్కువగా పనిచేసే గుండెస్పందనాన్ని క్రమబద్ధం చేసే ప్రయోగాలు లండన్, నేషనల్ హార్టు హాస్పిటల్‌లో ఇప్పుడు జరుగుతున్నాయి. ఇట్టి గుండెస్థితివల్ల మితిమీరిన ప్రాణవాయువు మెదడుకు చేరి రకరకాలవ్యాధులువస్తాయి. టిస్యూలకు అవసరపోషకపదార్థాలుసప్లయి అవుతయి.

ఇట్టివ్యాధిచ్చిన ఇద్దరు రోగులకు మందులు వాడగా పని చేయలేదు. హృదయస్పందనాన్ని అదుపులో పెట్టేందుకు "పేస్‌మేకర్"పరికరాన్ని ఉపయోగించి చూడాలని నేషనల్ హార్టుహాస్పిటల్ డాక్టర్లు సేటన్ ఎ.జి. లీతాయ్, కార్సన్ నిర్ణయించినారు.

పశ్చిమ జర్మనీలో దయ్యాలను పారద్రోలే ఉత్సవాలు

కోలన్ (డాడ్), మార్చి 24

కొన్ని కొన్ని ప్రత్యేకమైన సందర్భాలలో కొన్నిదేశాలవారు వేడుకలు వైభవాలు జరుపుకోటారు. ఇలాంటి ఉత్సవాలను జరుపుకోటానికి ప్రత్యేకమైన ఆకర్షణలు కొన్ని వుండితీరాలి.

పశ్చిమ జర్మనీలో వుండే ఆలాంటి ఆకర్షణలో 'కార్నివల్' కూడ ఒకటి. ఈదేశంలో కొందరు దీన్ని 'కార్నివల్' అనీ, మరికొందరు 'ఫేషింగ్' అని పిలుస్తుంటారు. ఈ వేడుక అక్కడ ప్రజలను ఆనందతరంగాల్లోముంచివేస్తుంది. ఎంతోసంబరం, ఎంతో ఆనందం, వీటికి మించిన వినోదకాలక్షేపం యీ కార్నివల్ వలన కలుగుతుంటాయి, కోలోన్ ఆచేన్, మెంజ్ ప్రాంతాలవారు యీ ఉత్సవాన్ని ప్రాచీనసంప్రదాయాలను అనుసరించి జరుపుకొంటారు, మరోవైపు ఆధునికమైన వ్యాపారవ్యవహారాలకు కూడా సముచితమైనస్థానాన్ని కల్పించారు. ఈ కార్నివల్‌కు అవసరమైన ఏర్పాట్లను దాదాపు 11లేక 12 మాసాలముందుగానే ఆరంభించటము లోనే దీని ప్రాముఖ్యత తెలుస్తుంది.

ప్రతి ఏడాది 11వ నెలలోని 11 వ రోజున 11 గంటల 11 నిమిషాలకు యీ "కార్నివల్" ఉత్సవాన్ని గొప్ప సంరంభంతో ప్రారంభించటం ఇక్కడి ఆచారం. ఉత్సవానికి రాజును, రాణినీ ఎన్నుకొంటారు. అందమైన అమ్మాయిలు చక్కని దుస్తులతో మిసమిసలాడుతూ నృత్యంచేస్తారు. విదూషకులు చక్కనిహాస్యాన్ని చిందిస్తారు. గాయకులు తమ కంఠమాధుర్యాన్ని చవి చూపిస్తారు వాద్య నిపుణులు కూడా వివిధరకాలైన సంగీత వాద్యాలతో చక్కని సంగీతాన్ని వినిపిస్తారు. ఈ ఆకర్షణలన్నీ కార్నివల్‌కు వచ్చినవారిని అనురాగంతో బంధించివేస్తాయి. మ్యూనిచ్‌లో కూడా దాదాపు ఇదేరీతుల్లో కార్నివల్ ఉత్సవము జరుగుతుంది. చిన్న పిల్లలు కూడా జట్లుజట్లుగా కూడి ఇక్కడికి వస్తారు. ఇదొకరకమైన ఆకర్షణ.

విద్యుచ్ఛక్తి వినియోగంలో నష్టాలు

మంత్రి శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి 24

మహారాష్ట్ర--మైసూరు రాష్ట్రాలతో [redacted] ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి అధికంగా నష్టమవుతూఉంది. 1961-62 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తిట్రాన్స్‌మిషన్, ఇంకా సరఫరాలో 28.55 శాతం నష్టమవుతు వుంది, ఇక మహారాష్ట్రలో 11.60 శాతం, మైసూర్‌లో 13.70 శాతం అవుతోంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ రకంగా విద్యుచ్ఛక్తి అధిక శాతం నష్టపోవడం డిస్ట్రిబ్యూషన్‌వల్ల, సబ్‌ట్రాన్స్‌మిషనులు పెద్దఎత్తున చేస్తూవుండడంవల్ల, జిల్లాలోని చెదురుగావున్న ప్రాంతాలలోఉన్న లైన్లవల్ల జరుగుతూఉందని నిన్న శాసనసభలో పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డిచెప్పారు.

220 కిలోవాట్ల గ్రిడ్‌లు పవర్ స్టేషన్‌ల అనుబంధ శాఖలు పనిచేయడం మొదలవగానే విద్యుచ్ఛక్తి ఇలా ఎక్కువశాతంలో వ్యర్థంకావడం జరగదని మంత్రి అన్నారు.

ఈ భారీ నష్టాన్ని సరిచేయడానికి నిపుణులకమిటీ ఒక దానిని ప్రభుత్వం నియమిస్తుందా అని అడిగినప్పుడు లేదని మంత్రి జవాబిచ్చారు.

1963-64 సంవత్సరంలో విద్యుచ్ఛక్తిని దొంగచాటుగా వినియోగించుకొన్న కేసులు 484 పట్టుబడ్డాయని, విద్యుచ్ఛక్తిబోర్డు పెనాల్టీల ద్వారా రూ. 47,496.50 వసూలుచేసిందని మంత్రిగారు చెప్పారు.

జంటనగరాలలో ఇలాంటి దొంగ కేసులను, చట్టవిరుద్ధమైన కనెక్షన్‌లను పట్టుకునేదుకు ఒక ప్రత్యేక అసిస్టెంటు ఇంజనీర్‌ను బోర్డు నియమించిందని, ప్రతి సర్కిల్‌లో ఒక జూనియర్ ఇంజనీర్ ఇలాంటి కేసులను పట్టడానికి నియుక్తులైనారని మంత్రి గారు వివరించారు.

మోటారు బండ్ల టాక్సు టోకనుల జారీ

హైదరాబాద్, మార్చి 24

రవాణా మోటారుబండ్లకు సంబంధించిన టాక్స్ టోకనులను 1965 ఏప్రిల్ 1వ తేదీనుంచి 15వ తేదీవరకు గోషామహల్ స్టేడియంలో మాత్రమే జారీ చేస్తారు రవాణేతర మోటారు బండ్లకు సంబంధించిన టాక్స్ టోకనులు 1. హైదరాబాదు, హిమాయత్‌నగర్‌లోని ప్రాంతీయ రవాణా సంస్థ కార్యదర్శి కార్యాలయములోను, 2. సికింద్రాబాదు, రాణిగంజ్‌లోని దక్షిణ భారత ఆటోమోబయల్ కార్యాలయములోను జారీచేస్తారు. అందువల్ల రవాణేతర మోటారు బండ్ల యజమానులు తమకు అనువైన ప్రదేశాలనుండి లైసెన్సులు పొందవచ్చునని రవాణా కమీషనర్ ప్రకటించారు.

పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన 15 వేల నాగ దుండగులు

నాగభూమిలో ప్రవేశించడానికి ప్రయత్నం

కోహిమా, మార్చి 24

పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన 500 మంది నాగ దుండగులు ఆధునిక ఆయుధాలు, మందుగుండు సామగ్రితో నాగభూమిలో ప్రవేశించుటకునాగాలాండ్ బర్మా సరిహద్దులో కేంద్రీకృతమవుతున్నారని సమాచారం అందినందున భారతరక్షణదళాలు జాగ్రత్తగా సరిహద్దు రక్షణలో నిమగ్నమై ఉన్నవి.

తూర్పుపాకిస్తాన్ నుండి నాగ దుండగులు ఈ సరిహద్దు ప్రాంతానికి చేరుకున్నారు. బర్మా యొక్క లిండ్విన్ లోయలో వారంరోజులుగా ప్రయాణము సాగిస్తారు. తొలుత ఈ దుండగులు బర్మా, మణిపూర్ సరిహద్దుగుండా భారత భూభాగంలో ప్రవేశించడానికి ప్రయత్నించగా భారత ప్రభుత్వం ఆ సరిహద్దులలో తగుచట్టబిట్టాల చేయడంవలన వీరికృషి ఫలించలేదు. చిన్నచిన్న జట్లుగా చీలిపోయి ఈ నాగదుండగులు భారత భూభాగములో ప్రవేశించవలసియున్నారు-ఒక సభ్యుడు ప్రశ్న అడగవలసియున్నప్పుడు అతడులేకున్నా ఆ ప్రశ్న సభలోని వారెవరైనా అడగవచ్చని, ఈ పద్ధతి అసెంబ్లీ, పార్లమెంటులో అనుసరించబడుతూ వుందని మేయర్‌తో అన్నారు.

కాని మేయర్ ఆ సభ్యుడు సభలో లేకుండా ఇతరులను కోరనప్పుడు అలా ప్రశ్న అడగడానికి వీలులేదని రూలింగు ఇచ్చారు.

సంస్కృతాన్ని దేశ అధికార భాషగా చేయాలి

మచిలీపట్టణం సభలో తీర్మానం

విజయవాడ, మార్చి 24

సంస్కృతాన్ని భారత అధికార భాషగా చేయాలని అన్ని విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలలో బోధనా భాషగా చేయాలని ఈ లక్ష్యసాధనకై భారత రాజ్యాంగాన్ని తగురీతిగా సవరించాలని కోరుతూ ఈమధ్య మచిలీపట్టణములో జరిగిన ఒక బహిరంగసభలో ఏకగ్రీవంగా తీర్

6వ సంయుక్త వారం

డి.వి.యస్.ప్రొడక్షన్స్

మంగమ్మ శపథం

సంగీతం- టి.వి.రాజు... దర్శకత్వం- బి.విఠలాచార్య

ఉషా రిలీజ్....

తా: ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, రాజబాల, రాజశ్రీ.

బసంత్ నటరాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

రష్యన్‌లో నెహ్రూ జీవిత చరిత్ర

శ్రీమతి ఇందిరాగాంధికి ఇరువురు తల్లికూతుళ్ళబహుమతి

లెనిన్‌గ్రాడ్, మార్చి 24

ఒక రష్యన్ తల్లి, కూతుళ్ళు ఇరువురు 1845 నుండి స్వర్గీయ ప్రధాని శ్రీజవహర్‌లాల్ నెహ్రూను గురించి చదువుతూ అనేక వివరాలు సేకరిస్తూ రష్యా భాషలో సొంత స్టూడెంట్‌తో వ్రాసుకున్న ఐదు సంపుటాల నెహ్రూ జీవితచరిత్ర గ్రంథాలను శ్రీమతి ఇందిరాగాంధికి పంపారు. 1955లో వీరి వ్రాత ప్రతుల తయారీ ప్రారంభించారు. రెండుసంవత్సరాలు వ్రాశారు. తల్లి ఒకకెమికల్ ఇంజనీర్, కూతురు నీటి టర్బయిన్ నిపుణురాలు.

12వ వారం

అనుపమ ఫిల్మ్స్ వారి:

ఉయ్యాల జంపాల

తా: జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, చలం, సూర్యకాంతం, రమణారెడ్డి, మీనాకుమారి.

సెలెక్టు- బొలారం

ఆటలు: 2-30, 6-00, 9-30

విక్రమ్ దిల్‌కుష్

గడ్వాల్ బోధన్

భారత్ - మహబూబ్‌నగర్

తదుపరి మార్పు:

శశిమహల్ - రాయ్‌చూర్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

నేడే చూడండి! రోజూ 3 ఆటలు!! అశోక్ మూవీస్.....

సుమంగళి

దర్శకత్వం- ఆదుర్తి

హైదరాబాద్- దీపక్ లో

రేపు సా॥ 2-30కు గొప్ప విడుదల

విజయ ప్రొడక్షన్స్: మాయాబజార్ (తెలుగు)

దర్శకత్వం: కె. వి. రెడ్డి. సంగీతం: ఘంటసాల.

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, ఎస్.వి. రంగారావు, రేలంగి, గుమ్మడి, సంధ్య, రమణారెడ్డి.

మనోహర్-సికింద్రాబాద్

ప్రతిరోజు ఆటలు 2-30, 6-00, 9-30

నేడే చూడండి నేడే చూడండి

రాజ్యంపిక్చర్స్...

సత్యసాల

మహాభారతంలోని విరాటపర్వం

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, ఎస్. వి. రంగారావు, రేలంగి, ఎల్. విజయలక్ష్మి.

దర్శకత్వం: కె. కామేశ్వరరావు బి. ఏ.

అజంతా - సికింద్రాబాద్ లో

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ.

నేడే చూడండి!

మాధవి పిక్చర్స్

పాండవ వనవాసము

దర్శకత్వం: K.కామేశ్వరరావు... నిర్మాత: A.S.R.ఆంజనేయులు

సాగర్-హైదరాబాద్ ప్రతిరోజు 3 ఆటలు:

ప్యారడైజ్-సికింద్రాబాద్. ప్రతిరోజు 2 ఆటలు:

—వాణి రిలీజ్.

16వ సంయుక్త వారం

శ్రీ వాణీ ఫిలింస్

నాదీ ఆడజన్మే

తారాగణం:- ఎన్.టి.రామారావు. సావిత్రి. జమున

నిర్మాత:- S.V. రంగారావు B.Sc. సంగీతం:- ఆర్.సుదర్శనమ్

రహత్ మహల్- ముషీరాబాద్)

ఆటలు: 6-00, 9-30.

మరియు సుందర్- ఖమ్మం అలంకార్-సూర్యాపేట్

—మూవీస్ (ప్రైవేట్) లిమిటెడ్ రిలీజ్.



హైదరాబాద్-ఎ

శుక్రవారం మార్చి 25

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, 6-55మూకీముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం, 7-30 గాంధీమార్గము, 7-45 అంధోని మాత్యూస్: వయొలిన్, 8-00 అం-వా, 8-15 లలితసంగీతం, 8-30 మేడూరి నరసింహారావు: వీణ, 9-00 పరిసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1-40 హిం-వా, 1-50తె-వా, 2-00. చిత్రసీమ, 2-10 ఉ-వా, 2-30 డి. ఆర్. పార్వతీకర్ - రాజన్ శంకర్, 2-30 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక వార్తకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 వర్తమానాంశం. 6-20 హైదరాబాదు బి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు బి వలె, 7-30 తెలుగు తేజస్విద్ధనాట్: శ్రీరామాభిరామము ఉదాహరణాత్మక ప్రసంగము (హిందీ) డా॥ ఐ. పాండురంగ రావు, 7-45 హైదరాబాద్ బి వలె, 8-50 పార్లమెంటులో నేడు 8-55 వర్తమానాంశం 9-00 అ-వా, 9-15 ఉ-వా, 9-30 సాహిత్యనందిని (విజయవాడ నుండి రిలే), 9-45 అంధోని మాత్యూస్: వయొలిన్, 10-30 అ-వా, 10-35 వర్తమాన సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాతృమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 వర్తమానసమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె 9-00 వర్తమాన సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాతృమే)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 లయవిన్యాసం-[illegible]: వింజమూరి వరదరాజ అయ్యంగార్, ఎం. కేశవరావు:వయొలిన్, వి.ఎస్. లక్ష్మీనారాయణన్:మృదంగం, ఎస్.వెంకటరమణ: ఘటం, ఎ. గోపాలం:కంజీరా, 2-30ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 జయభేరి (విజయవాడ నుండి రిలే), 7-45 కర్ణాటక సంగీత కచేరి (మద్రాసు నుండి రిలే), 8-50 హైదరాబాదు ఎ వలె. 9-15 ఎస్.పి. సత్యనారాయణ: డి ఫీతర్ కృతులు, 9-30 హైదరాబాదు ఎ వలె 9-45 మేడూరి నరసింహారావు: వీణ, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే), 6-55 మూకీముక్తావళి, 7-00 తె-వా, 7-15 ఈమాసపుపాట, 7-20 గాంధీమార్గం, 7-45 చెంబోలు వెంకటశాస్త్రి: వీణ, 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం (హైదరాబాదు నుండి రిలే), 8-30 హైదరాబాద్ వలె, 9-00 వర్తమాన సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00స్థానిక వర్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం (హైదరాబాదు నుండి రిలే), 6-20 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకం, 7-45 సంగీతకచేరి(మద్రాస్ నుండి రిలే), 8-50 పార్లమెంటులో నేడు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 అంగ్లంలో, 9-25 విరామ సంగీతం, 9-30 సాహిత్యనందిని, 9-45 చెంబోలు వెంకటశాస్త్రి: వీణ, 10-30 అ-వా, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడలోని హోటళ్ళకు పాలసరఫరా

విజయవాడ, మార్చి 24

మొన్న సాయంత్రం హోటల్ యజమానుల సంఘానికి సమీకృతపాల ప్రాసెస్టు అధికారులు వెయ్యి లీటర్ల పాలను సరఫరాచేసి హోటళ్ళకు పంచుతానమని చెప్పారు. పాలవాళ్లు యీరోజు సాయంత్రం హోటళ్ళకు మార్చి 20 నుండి పాలను సరఫరా చేయడంలేదు. ధర పెంచమని సమ్మెచేస్తున్నారు. ఈ మూడురోజుల నుండి హోటళ్ళు పాలులేకుండా టీని, కాఫీని అమ్ముతున్నాయి. నేడు పరిమితంగానైనా హోటళ్ళు పాలుకలిసిన కాఫీని, టీని ప్రజలకు ఇవ్వగలిగాయి.

బడ్జెట్ ద్రవ్యోల్బణాన్ని పెంచేదిగాఉన్నది

స్వతంత్రపార్టీ నాయకుడు మాసానీ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 24

లోకసభలో మొన్న బడ్జెట్ పై సాధారణ చర్చ ప్రారంభమైంది. స్వతంత్ర పార్టీ ఉపనాయకుడు ఎం. ఆర్. మాసానీ బడ్జెట్ ద్రవ్యోల్బణాన్ని పెంపొందించేదిగా అర్థికాభివృద్ధిని నిరోధించేదిగా ఉన్నదన్నారు.

రానున్న పన్నెండు నెలల్లో ధరలు ఇంకా పెరుగగలవన్నారు. ప్రత్యక్ష పరోక్షపన్నులు 50 శాతం తగ్గించి వేయాలని అధిక వ్యయంతో కూడుకున్న లాభసాటిగాని ప్రాజెక్టుల ఆపివేయాలని, బదేండ్ల ప్రణాళికను 5దేండ్ల ప్రణాళికలుగా మార్చాలని మాసానీ సూచించారు.

బడ్జెట్‌లో కొంతపన్ను మినహాయింపు ఇవ్వబడినప్పటికి మనదేశంలో ప్రత్యక్షపన్నులు ఫిటన్, యునైటెడ్ స్టేట్స్ తదితర అభివృద్ధిచెందిన రాజ్యాలలోకన్నా అధికమేనని మాసానీ నిమర్శించారు.

ప్రభుత్వం ఇప్పటి విధానాలనే అనుసరిస్తే విదేశీ మారకద్రవ్యం క్లిష్టతలు ఇంకా పెరుగగలవని ఈ విదేశీమారక ద్రవ్యం కొరత అనేది ప్రభుత్వం ఎన్నో తప్పుడు విధానాల అనుసరించేలా చేస్తున్నదని వీరన్నారు.

మూసాపేట హైస్కూలు వార్షికోత్సవాలు

మహబూబ్‌నగర్, మార్చి 24

ముసాపేట గ్రామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వార్షికోత్సవము శ్రీ కె.కె. రెడ్డి అధ్యక్షతన జరిగినది. విద్యార్థిసంఘ అధ్యక్షులు స్వాగతము చెప్పారు. శ్రీ కె. వెంకటేశ్వర్లు తెలుగు పండిట్ స్వాగత పద్యాలు పలికిరి. విద్యార్థిన ఘ అధ్యక్షులు తమ సంఘ నివేదికను వినిపించిరి. శ్రీ సుబ్బారావు ప్రధానోపాధ్యాయులు పాఠశాల నివేదికను చదివిరి. జిల్లా సమాచార శాఖాధికారి శ్రీ పి. సూర్యనారాయణ విద్యార్థుల కర్తవ్యమును గురించి వర్తమానిస్తూ నేటి విద్యార్థుల్లో దినదినము క్రమక్షీణత, వినయ విధేయత, ఓరిమి, విద్యయందు అభిరుచి క్షీణించుచున్నదని చెప్పుతూ తల్లిఒడి మొదటి బడి కావున తల్లిదండ్రులు మంచి వారసత్వమును పరిసరములను తమ బిడ్డలకు కలిగించి మంచిశిక్షణ యిచ్చిన ఎడల సత్పౌరులు కాగలరనిరి. శ్రీ కె. సిద్దిలింగప్ప డి.సి.సి. ఉపాధ్యక్షులు ఉపన్యసిస్తూ విద్యార్థులు బాగుపడాలంటే ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు ఎక్కువ బాధ్యత వహించాలన్నారు.

విరాళంగా గది నిర్మాణం

మూసాపేట గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో దాత, విద్యాభిమాని యగు శ్రీ సత్యశీలారెడ్డి (కంటాక్టర్ పర్వతాపురం) విద్యార్థుల సౌకర్యార్థం ఉచితముగా ఒకగదిని మూడు వేల రూపాయలతో తమ పేరట నిర్మించుచున్నారు. ఇటీవలనే ఇట్టిగది శంకుస్థాపన శ్రీ కె.కె. రెడ్డి (జిల్లాపరిషత్ అధ్యక్షులు)చే జరిగినది,

గొంతు-నోటికేన్సర్ వ్యాధి

ఇండియాలో అధికమట

న్యూఢిల్లీ, మార్చి 24

భారతదేశంలో గొంతు మరియు నోటి కేన్సర్ అధికంగా ఉన్నదని జర్దా లాంటి పొగాకును నమిలేఅలవాటు ప్రజలలో ప్రబలంగా ఉండటమే యీ వ్యాధికి కారణమని ప్రభుత్వఅణుశక్తి శాఖ వార్షిక నివేదికలో పేర్కొనబడింది.

కాకా స్మారక ఆస్పత్రిలో 125 కేసుల పరిశీలించిన తర్వాత నిపుణులు ఈ అభిప్రాయానికి వచ్చారు.

జెమినీ నౌక ప్రయోగం

తొలిసారిగా అమెరికా జంట వ్యోమగాముల అంతరిక్ష విహారం

కేప్ కెనడి, మార్చి 24

వర్జిల్ గ్రిస్సం, జాన్ యంగ్ అను ఇరువురు వ్యోమగాముల్ని ఒకే రోదసీ నౌకలో నిన్న తొలిసారిగా అమెరికా అంతరిక్షంలోకి పంపింది. 89 నిమిషాల లోకసారి చొప్పున వీరి జెమినీ నౌక రెండుసార్లు భూమినిచుట్టి మూడోసారి ప్రదక్షిణిస్తున్నది.

సంపాదనపై ఆపేక్ష లేని ఆటగాడు

డాడ్, మార్చి 24

పశ్చిమజర్మనీలోని హాంబర్గు స్పోర్ట్స్ క్లబ్ ఫెడరల్ లీగ్ టీమ్‌కు చెందిన ఉపకెప్టెన్, ఆరితేరిన ఫుట్‌బాలర్‌గా (సెంటర్ - ఫార్వర్డు) అంతర్జాతీయ ఖ్యాతిగడిచాడు. ఈ యేటి ఫుట్‌బాలర్‌గా అతనిని సత్కరించడానికి జర్మనీ స్పోర్ట్స్ జర్నలిస్టులు ఎన్నుకున్నారు. ఈ విధంగా అతడు ఎన్నికకావడం యిది రెండవపర్యాయం.

సీలర్ పొడగరికాదు. పొట్టికాదు. స్థూలకాయుడిని మిత్రులు అనేవిస్తూ టారు. ఇతడు జర్మనీప్రజల అదరాభిమానాలను మూటగొన్నాడు. ఇతని ఆట ఎప్పుడూ జయప్రదమే. ఆచి, తూచి, లెక్కచూసి అతడు గోల్ కొడితే రామబాణంలాగ వెళ్ళి గురిపెట్టినచోట పడవలసినదే!

1954 వ సంవత్సరంలో తొలిసారిగా యితనిపేరు యితరదేశాలకు తెలిసినప్పుడు యితనివయస్సు 18 ఏళ్లు. నాటినుంచి ఫెడరల్ రిపబ్లిక్ ప్రతినిధిగా యితడు 42 సార్లు ఆటలపోటీలలో పాల్గొన్నాడు. 1958 వ సంవత్సరములో స్వీడన్‌లోను. లోఫిలీలోను యితడు ప్రపంచంలోకెల్ల సెంటర్ ఫార్వర్డు ఫుట్‌బాల్ ఛాంపియన్‌గా గుర్తింపబడ్డాడు.

ఇతనిని ధనరాశితో ఆకర్షించి తమ సంఘాలలోకి తీసుకోడానికి విదేశాలలోని అనేక క్లబ్‌లు ప్రయత్నించినవి. ఇంటర్‌నేషనల్ మిలన్ 11,00,000 మార్కులు (రు. 13,20,000) యిస్తామని ఎరచూపినవి కాని, సీలర్ లొంగలేదు. తన చిన్నవాటి క్లబ్‌లో వుండడానికే నిశ్చయించుకున్నాడు.

జర్మన్ ఫెడరల్ లీగ్ ఆటగాండ్రలో సీలర్‌కే హెచ్చు జీతం యిస్తారు. పెట్రోల్ స్టేషన్ యజమానిగా, స్పోర్ట్స్ సామాగ్రిఅంగడిపెట్టి ప్రతినిధిగా మేలోట్లు, బంతులవ్యాపారిగా సీలర్ విశేష ధనార్జన చేస్తున్నాడు. ఇతడు ఎబెంబెర్గ్‌లోఅనే హాంబర్గు పత్రికలో వ్రాస్తుంటాడు. అందుకు యితనికి డబ్బు బాగా యిస్తారు.

ఇతడు వివాహితుడు. ఇతనికి ఇద్దరు బిడ్డలు. ఇతనికి సొంత ఇల్లు వుంది. కష్టజీవి జాగ్రత్తకలవాడు. కష్టపడి పని చేస్తాడు. ఏడాదికి కనీసం 40 వేల కిలోమీటర్ల దూరం కారులో పయనిస్తాడు. గర్వకారణాలు యిన్నివున్నా, ఇతడు సాధుసీలుడు, వినయసంపన్నుడు.

—(యు. పి ఎస్.)

దేవరకొండ తాలూకా దళిత జాతిసభ

నల్గొండ, మార్చి 24

దేవరకొండ తాలూకా దళిత జాతి సంఘ ద్వితీయ మహాసభ మర్రిగూడెం గ్రామములో జరిగినది. బి, రామస్వామి సంఘ అధ్యక్షులు అధ్యక్షత వహించారు. మహాసభలో ప్రతినిధులు వెయ్యిమంది పాల్గొన్నారు. సభకు హాజరైన ప్రతినిధులకు స్వాగత వచనాలు సంఘ కార్యదర్శి పలికారు. ప్రతినిధుల సమావేశములో దళిత జాతి సమస్యలు చర్చించి తీర్మానాలు గావించనయినవి రాత్రి బహిరంగ సభ శ్రీ బి. రామస్వామి అధ్యక్షతన జరిగింది.

శ్రీ జి. నారాయణరెడ్డి దేవరకొండ సమితి అధ్యక్షులు శ్రీ గ్రామపంచాయతీ అధ్యక్షులు వి. మాధవరావు వి. చంద్రయ్య,యస్.పుల్లయ్య ధార్మాలపంతులు ఉపన్యసించారు. సంఘకార్యదర్శి గంటేల కాయులు వందన సమర్పణతో సభముగిసింది.

రాకపోకలు

పంచాయతీరాజ్ శాఖామంత్రి డా॥ యం. యస్. లక్ష్మీ నరసయ్య మార్చి 27 న హైదరాబాద్ నుంచి బయలుదేరి పర్యాలపెట్లు-బచ్చన్నపేటలో రక్షిత మంచినీటి సరఫరా పథకానికి పునాది రాయివేస్తారు. ఆ తరువాత పాలకుర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తారు. అదే రోజు రాత్రి రాజధానికి తిరిగి వస్తారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ అధ్యక్షులు శ్రీ బి.వి. సుబ్బారెడ్డి మార్చి 27 న హైదరాబాద్ నుంచి బయలుదేరి కర్నూలు వెళ్లుతారు. మరునటి రోజున ఎ. కోడూరులో రైతుసమావేశంబహిరంగ సభలకు అధ్యక్షత వహిస్తారు. మార్చి 29 వ తేదీనాటికి తిరిగి రాజధానికి చేరుకుంటారు.

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి టి.యస్. సదాలక్ష్మి మార్చి 27 న హైదరాబాదు నుంచి కారులో బయలుదేరి కర్నూలు వెళ్లుతారు. ఆ తర్వాత శ్రీశైలం వెళ్ళుతారు మార్చి 28 న రాజధానికి తిరిగివస్తారు.

ఏచ్చే ఎన్నికల్లో హిందీని ప్రధాన సమస్యగా తీసుకోవాలి

డా. గాడ్గిల్ సూచన

నాగపూర్, మార్చి 24

రాబోయే సాధారణ ఎన్నికలవరకు హిందీసమస్య పరిష్కారంకాకపోతే ఎన్నికలలో హిందీని ప్రధానసమస్యగా తీసుకోవాలని పూనా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ యస్. వి. గాడ్గిల్ సూచించారు.

విదర్భ రాష్ట్రభాషాసమితి 19 వ స్నాతకోత్సవ సందర్భంలో ఉపన్యసిస్తూ దక్షిణభారతంలో ఇటీవల చెలరేగిన ఆందోళన 'కృత్రిమ' మైనదని కాంగ్రెసు పరిపాలనకు వ్యతిరేకంగా ప్రజావిముఖత ఆ ఉద్యమరూపడూగా బహిర్గతమైందని శ్రీ గాడ్గిల్ చెప్పారు

ప్రభుత్వం పొత్తికి తలవొగ్గి అధికారభాషాచట్టాన్ని సవరించినట్టయితే భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిసమాప్తమైందని అనుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ స్నాతకోత్సవములో 410 విద్యార్థులకు పట్టభద్రుల సర్టిఫికెట్లు ఇవ్వబడ్డాయి. ఉత్తమ స్థాయిలో నెగ్గినవిద్యార్థులకు 32 అవార్డులు ఇవ్వబడ్డాయి.

సోవియట్ ట్రాక్టర్లకు విడిభాగాల సప్లయి

ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, మార్చి 24

భారతదేశంలోనున్న సోవియట్ ట్రాక్టర్లకు, 20 లక్షల రూపాయల విలువగల విడిభాగాలను సప్లయిచేసేటందుకు మాస్కోలోని ట్రాక్టర్ ఎక్స్‌పోర్టు సంస్థకూ, ఘజియాబాద్ ఇంజనీరింగు కంపెనీకిమధ్య ఒక ఒప్పందము పైన ఇటీవలే సంతకాలు జరిగాయి. ఈనాడు భారతదేశంలో దాదాపు 10 వేల సోవియట్ ట్రాక్టర్లున్నాయి. భారతదేశంలో మొత్తంవున్న ట్రాక్టర్ల సంఖ్యలో ఇవి నాలుగోవంతు తూర్పు అస్సాం రాష్ట్రంనుంచి పశ్చిమ పంజాబ్ రాష్ట్రంవరకూ, ఉత్తరాన ఉత్తరప్రదేశ్‌లోని తెరాయ్ ప్రాంతమునుంచి దక్షిణాన ఆంధ్రప్రదేశ్ వరకూవున్న మారుమూల ప్రాంతాలలో కూడ ఇవి భూమిని దున్నుతున్నాయి.

సోవియట్ ట్రాక్టర్ ఎక్స్‌పోర్టు సంస్థ విడిభాగాల శాఖాధైరెక్టరు బోరిస్, ఎ చర్నిలోవ్, భారతదేశములోని సోవియట్ వాణిజ్య ప్రతినిధి ఎస్. గ్రిజినోవా, ఘజియాబాద్ ఇంజనీరింగు కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి. ఎం. అగర్వాల్ గారలు ఆ ఒప్పందంపై సంతకాలు పెట్టారు.

కల్వ సూర్యనారాయణ

కమీషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్

ఫోన్. నెం. 41412

24-3-1965

	రు. పై.	రు. పై.
తెల్లజొన్నలు	66--00	69--00
పచ్చజొన్నలు	58--00	59--00
పసుపు	120--00	122--00
పెసలు	66--80	80--00
మినుములు	56--00	64--00
శనగలు	92--00	98--00
ఉలవలు		51-0-00
తెల్లము	40--00	54--00
మిర్చి	150--00	200--00
ఆముదాలు	75--00	76--00
చింతపండు	120--00	145--00
ఉల్లిగడ్డ	12--00	17--00
బన్సీగోధుమలు	90--00	102--00
ఎర్రగోధుమలు	80--00	82--00
మక్కగోధుమలు	81--00	82--00
నువ్వులు	140--00	180--00
కుసుమలు	64--00	65--00
అవాలు		180--00
పత్తిగింజలు	45--00	48--00
ఇలాతిపల్లు	80-00	100-00
పెద్ద కందిపప్పు	104--00	109-00
చిన్న కందిపప్పు	95--00	98--00
మినుపపప్పు	82--00	88--00
పెసరపప్పు		110--00
సెనగపప్పు	117--00	118--00
సిరిసెనగపప్పు	88--00	94--00
ధనియాలు	145--00	160-00
మొంతులు	70--00	72--00
ఎల్లిగడ్డ	60--00	75--00
పల్లినూనె		22--12
సన్నఅవాలు	165--00	
చట్టి జొన్నలు	57--00	59--00
ఎర్రజొన్నలు	88--00	
మక్కజొన్నలు	45-00	47--00
ఇలాతిపల్లు చి.	88--00	100--00
తవుడు	24--75	
వోమ	70--00	75--00
ఉలవలు	47--00	51--00
శెనగలు	56--00	
పెద్ద కందులు	77--00	82--00
చిన్న కందులు	68--00	72--00
పల్లికాయ	86--00	90--00
దేశిమిర్చి	150--00	170--00
అనుములు	68--00	
అనుములు తెల్లవి	62-00	68-00
కల్నివిండి	84--75	
ఆముదముపిండి	21--00	22--00
ఎరండికాయలు	21--87	

ఉపకారం నేటి ధరలువాయించి నాము గిట్టినచో పంపుకొనవచ్చును, తెప్పించుకొనవచ్చును.

అమెరికాకు సోవియట్ యూనియన్ హెచ్చరిక

వియత్‌నామ్ యుద్ధములో ఓటమి తప్పదని

మాస్కో, మార్చి 24

వియత్‌నామ్ యుద్ధంలో యునైటెడ్ స్టేట్సు జోక్యం కలిగించుకోవడాన్ని సోవియటు ప్రధాని అలెక్సి కోసిగిన్ తీవ్రంగా విమర్శించారు. రోదసీ నౌకలను అవసరమైన యుద్ధానికి విధ్వంసనకు వాడే అవకాశమున్నదని హెచ్చరించారు.

వియత్‌నామ్ ప్రజలు సామ్రాజ్యవాద దురాక్రమణను ఎదుర్కొంటున్నారని వారిని అణచడానికి చేసే ప్రయత్నాలన్నీ విఫలమై పోకతప్పదని కోసిగిన్ తెలిపారు. సోవియటు యూనియన్ వియత్‌నామ్ ప్రజలకు తోడ్పడుతున్నదన్నారు. సోవియటు సైన్యంవద్ద అత్యంత ఆధునికమైన ఆయుధాలున్నాయి. అయినా వానిని విధ్వంసనకు ఉపయోగించదలవడం లేదు. సోవియటు రాకెట్లు శాంతియత అవసరాలకే వాడబడుతాయి.

పబ్లిక్ సర్వీస్ కమీషన్ పత్రులు

ఇతర దేశాలకు పంపించే విషయం తెలియజేయబడదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 24

అమెరికా గ్రంథాలయం (వాషింగ్టన్)కి పబ్లిక్ సర్వీస్ కమీషన్ పత్రులు పంపుబడుతున్నాయనే అంశాన్ని ఇంకా ఇతర చిరునామాదారులకు ఆ కాపీలు పంపుతున్నామనే విషయాన్ని ఇకముందు శాసనసభకు తెలియజేయబడదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి హామీఇచ్చారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంశా సత్యనారాయణ ప్రభుత్వ అభిప్రాయాన్ని విపులీకరించవలసిందని కోరినపుడు ముఖ్యమంత్రి ఇలా వివరించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం పాలనకాలం నాటినుండి ఇతరదేశాల ప్రభుత్వాలు కోరినపుడు ఆ పత్రులు పంపించబడుతూ వున్నాయని ప్రభుత్వము తప్పక పంపించాలనే బాధ్యత ఏదీ లేదని, ప్రస్తుతం ఆ పత్రులు పంపించగూడదనిసభవారుకోరుతున్నట్టవుతే అది ఆచరణలోకి తేబడుతుందనిఆయన చెప్పారు.

సర్వీసు కమీషన్ పత్రులు ఇతర దేశాలకు పంపించడంపై తాము వ్యతిరేకిస్తున్నామని కాదని ఆ కాపీలు పంపించామని ప్రత్యేకంగా సభవారికి నివేదికద్వారా తెలియజేయడం ప్రభుత్వం బాధ్యతగా స్వీకరించి ఆ కాపీలు పంపుతుందని స్పష్టపరుస్తుందని ప్రతిపక్ష నాయకులు శ్రీ వి. వెంకటేశ్వర్లు, శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

శ్రీ వెంకా సత్యనారాయణ మాట్లాడుతూ ఆ పత్రులను రహస్యమైనవనే ఉద్దేశ్యంతో చివరికి శాసనసభలో కూడా కొన్ని పరిస్థితులలో చర్చించడం మానేసినపుడు, ఇతర దేశాలవారికి వాటిని ఎందుకు పంపిస్తున్నారో అర్థంకావడంలేదని, అది మన గౌరవ ప్రతిపత్తులను అతిక్రమించడమే అవుతుందని అన్నారు.

అప్పుడు వెంటనే ముఖ్యమంత్రి గారు ఆ పత్రులు అమెరికా గ్రంథాలయానికి పంపిస్తున్నామనే విషయాన్ని ఇకముందు నివేదికలలో తెలియజేయబడదని హామీ ఇచ్చారు.

ఆస్ట్రాయ్ ఉద్యోగుల నిరసన ప్రదర్శన

హైదరాబాద్, మార్చి 24

ఆస్ట్రాయ్ ఉద్యోగస్తులకు మరో ఉద్యోగం చూపెట్టకుండా ఆస్ట్రాయ్ పన్ను రద్దుచేసి తమకు రక్షణలేకుండా చేసినందుకు 25 మార్చి 8-30 గంటలకు హైదరాబాదు పురపాలక సంఘం కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన జరపడానికి ఈ ఉద్యోగస్తులు నిర్ణయం తీసుకున్నారు.

నేటి రాత్రి

అమృత్ కళామందిర్ సమర్పింతు:

టార్జన్ & కింగ్‌కాంగ్

తా: ముమ్‌తాజ్.రణ్‌ధ్వజ్, బేలాబోస్, భగ్‌వాన్, శకిలాబానుభూపాలి. కింగ్‌కాంగ్, దారాసింగ్.

అశోక్- హైదరాబాదు

ఆటలు: 3-30, 6-30, 9-30.

మినర్వా- సికింద్రాబాద్

ఆటలు: 6-30, 9-30.

-న్యూ సర్‌గమ్ పిక్చర్స్ రిలీజ్

4వ సంయుక్త వారం

జోహార్ ఫిల్మ్స్ వారి:

జోహార్, మహమూద్ నటించిన

గోవా

తా: మహమూద్, ఐ.యస్.జోహార్, నిమి, సోనియా సహని.

దర్శకత్వం: ఐ. యస్. జోహార్

సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ

రాయల్-హైదరాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30

అంజలి-సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

నేడే చూడండి! నేడే చూడండి!

నవయుగ.

చందమామవారి

దొరికితే దొంగలు

దర్శకుడు: మీ.సుబ్రహ్మణ్యం: సంగీతం: కె.రాజేశ్వరరావు

కమల్ హైదరాబాద్

రాజేశ్వర్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 5-45. 9-30.

ఈ రోజులు మాత్రమే

రేపు సా॥ 2-30 కు మ్యాట్నీతో విడుదల

భరణీ పిక్చర్స్: విప్రనారాయణ



తా: నాగేశ్వరావు, భానుమతి, రేలంగి.

నిర్మాత, దర్శకుడు: రామకృష్ణ — సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

అజంతా- సికింద్రాబాద్

అటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ.

సికింద్రాబాద్ రోటరీ క్లబ్

సర్వీసు కార్యక్రమముల సహాయార్థం

అత్యుత్తమ వినోదవంతమైన చిత్రాన్ని సమర్పించుచున్నారు.

పుష్ప పిక్చర్స్:

* చిత్రలేఖ *

(ఈస్టుమన్ కలర్)

నేడే రాత్రి 9-30 గం.

నౌరంగ్

పర్‌కండిషన్డు, హైదరాబాద్

రేట్లు: రు. 10/- 5/- 3/- 2/-

భారత సరిహద్దు ప్రాంతాలపై పాక్ కాల్పులు

క్రమంగా ఉద్ధృతం తగ్గుదల

కలకత్తా, మార్చి 24

భారత తూర్పుపాకిస్తాన్ సరిహద్దులోని మెహిగంజ్ సబ్‌డివిజన్ ప్రాంతంలో నిన్న సాయంత్రం 6 నుండి రాత్రి 9 వరకు పాకిస్తానీ కాల్పులు ఏమీ జరుగలేదు.

పాకిస్తాన్ సైనికులు పూర్తిగా కాల్పుల విరమించినట్లు అధికారికంగా ఇంకా సమాచారమేమీ అందకున్నా కాల్పుల ఉద్ధృతం క్రమంగా తగ్గిపోతున్నదని స్థానిక వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

ఏప్రిల్‌లో "జాతీయవారం": స్వాతంత్ర్య సమరయోధుల సభలో తీర్మానం

(గోలకొండ పత్రిక విలేఖరి)

హైదరాబాదు, మార్చి 24

ఏప్రిల్ 6 నుండి 13 వరకు ఆంధ్రప్రదేశ్ అంతటా జాతీయవారం జరుపవలెనని ఇటీవల ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధుల సభలో తీర్మానించారు.

ఈ తీర్మానంగా పంపబడిన సమావేశములో శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ కొప్పిడి లింగమూర్తి, శ్రీ వేణుగోపాలరెడ్డి, శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, శ్రీ గోవాడనిరోజణరావు, శ్రీ బి. వెంకటరామారావు, తల్లాప్రగడ రాంచందర్‌రావు, శ్రీ గొట్టిముక్కుల రాంచందర్ రావు, శ్రీ కన్నెకంటి సూర్యనారాయణ, శ్రీ జగ్గారాజు, శ్రీ శేషారెడ్డి, శ్రీ వంకెడ్డు సుబ్బారావు, శ్రీ తమ్మ కనకయ్య, శ్రీ పసుపులేటి కృష్ణమూర్తి, శ్రీ బి. వెంకటరామారావు (కరీంనగర్) ప్రభృతులు పాల్గొని ప్రసంగించారు.

ప్రధానికి పూలహారం వేయడంలో మేయర్ కు మూడోస్థానం

హైదరాబాద్, మార్చి 24

ప్రధానిశ్రీలాల్ బహద్దర్ శాస్త్రి నగరానికి విచ్చేసినసందర్భంలో బేగంపేట విమానాశ్రయంలో ప్రధానిని ఆహ్వానిస్తూ పూలమాల మొదలు గవర్నరు వేశారని ఆతర్వాత ముఖ్యమంత్రిగారిని మూడోప్రముఖవ్యక్తిగా నగర మేయర్ పుష్పాహారం సమర్పించారని నిన్న పురపాలకసంఘ సర్వసభ్యసమావేశములో శ్రీ అహమ్మద్ హుస్సేన్ (మజ్లిస్) ప్రశ్నకు సమాధానమిస్తూ మేయర్ శ్రీ యమ్.ఆర్. శామ్‌రావు చెప్పారు.

కేరళలో గవర్నరు పాలన ప్రజాస్వామ్యానికే ఛాలెంజి

—: ఎస్.ఎం. జోషి

లక్నో, మార్చి 24

కేరళలో గవర్నర్ పరిపాలనను కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం దేశంలోని ప్రజాస్వామ్య వాదులందరికీ ఒకసవాల్ వంటిదని అఖిల భారత సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షులు యస్. యం. జోషీ వ్యాఖ్యానించారు. కేంద్రంనుండి ఇట్టి విధింపును సహించగూడదన్నారు. ఇటీవల కేరళలో జరిగిన ఎన్నికలందు ప్రజలముందున్న సమస్య కాంగ్రెసు లేకున్నా ప్రజాస్వామికపాలనను కొనసాగింపవచ్చా లేదా? అనేది కేరళ ప్రజలు అడుగుతీర్పునిచ్చారు. తాము ఎన్నుకున్న ప్రతినిధుల పాలనను అనుభవించ వీలులేకుండా కాంగ్రెసుచేస్తూ ప్రజాస్వామ్యానికే భంగం కలిగిస్తున్నది అని వీరువిమర్శించారు. కేరళలో నంబూద్రిపాద్ పార్టీని ప్రభుత్వం ఏర్పరచ నివ్వమన్నారు.

నార్కట్‌పల్లి హైస్కూల్ వార్షికోత్సవము

నల్గొండ, మార్చి 24

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నార్కెట్ పల్లి వార్షిక దినోత్సవము మునుగోడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగినది.

అటలపోటీలలో గెలుపొందినవిద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ సాంఘికసంక్షేమ శాఖామంత్రిణి శ్రీమతి టి.యన్.సదాలక్ష్మి బహుమతుల ప్రదానముచేశారు.

ఈ సందర్భమున శ్రీ. పి. మధుసూదనరావు సహాయోపాధ్యాయుడు నిర్వహించిన ఒక చిత్రకళా ప్రదర్శనకు నల్గొండ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఆయల్ల లక్ష్మీనర్సింహ్మారెడ్డి ప్రారంభోత్సవము జరిపారు.

మంత్రిణి మాట్లాడుతూ ఉపాధ్యాయుల వేతనాలు తక్కువగా ఉన్న మాట వాస్తవమే అయినా దానిని వారొక త్యాగముగా భావించి వారి విధి నిర్వాహణలో కృతకృత్యులుకావాలన్నారు.

ఈ వార్షికోత్సవ సందర్భమున శ్రీ డి. మల్లయ్య కంట్రాక్టరు నల్గొండ పాఠశాల సహాయార్థం రూ. 500 ఇస్తున్నట్లు ప్రకటించి అప్పుడేమంత్రిణి సమక్షమున రూ. 300 చెల్లించారు. శ్రీ నర్సయ్య తంగేడ్‌పల్లి వ్యక్తులు ఒక రంగస్థల తెరను బహూకరించారు.

ఈ ఉత్సవమునకు నల్గొండ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వెంకటరామారావు, జిల్లాపరిషత్ విద్యాశాఖ ఉపకార్యదర్శి శ్రీ సత్యనారాయణరావు ప్రభృతులు హాజరయ్యారు.

సిద్దిపేట సాహితీమండలి తృతీయ వార్షికోత్సవం

సిద్దిపేట, మార్చి 22

ఈ మధ్య సిద్దిపేటలో శ్రీ పి వి. నరసింహారావు "సాహితీ వికాస మండలి" తృతీయవార్షికోత్సవ సందర్భమున మండలిచే ప్రచురింపబడిన "చతురంగం" అను కథానికా సంకలనమును ఆవిష్కరిస్తూ "జాతిఉత్తేజానికి రచయితలు ప్రధానపాత్రవహిస్తారనీ, అలాంటి రచయితలను, భావనాశక్తిగల వారిని ప్రజలు గౌరవించడము అత్యావశ్యకమని భాషించారు.

"చారిత్రక ప్రభావాలకు లోనైన తెలంగాణలో సాహిత్యచైతన్యం కలిగిస్తూ వేముగంటివంటికవులుభాషాసేవ చేయడం ముదావహము. వికాసమండలి వంటి సంస్థలు తెలుగుదేశములో విరివిగా వచ్చి అభివృద్ధి చెందడము, పరస్పరం గుర్తించుకుంటూ పురోగమించడం ఎంతో అవసరము. సాహితీ వికాసమండలి పుస్తక ప్రచురణమును తొలిదశలోనే చేపట్టి భాషా సేవాదృష్ట్యా ప్రయత్నపూర్వకముగా పని చేస్తున్నందుకు నేనెంతో ఆనందపడుతున్నాను" అని మంత్రి అభిభాషించారు. సాహితీవికాస మండలి అధ్యక్షుడు శ్రీ వేముగంటి నరసింహాచార్యులు స్వాగతం చెప్పారు.

శ్రీ నందివాడ కృష్ణమూర్తిగారు తమ అధ్యక్షోపన్యాసములో మండలిని ప్రశంసిస్తూ సిద్దిపేటలాంటి గ్రామంలో ఇట్టి సంస్థ ఉండడమేకాక రచనా కార్యక్రమమును చేపట్టడం, చక్కని పుస్తకాన్ని ఈ గ్రామంలో ముద్రింపచేయడం సంతోషమన్నారు.

రాజకీయబాధితులకు విద్యారాయితీలు

హైదరాబాదు, మార్చి 24

రాజకీయ బాధితుల పిల్లలకు, మనుమలకు మంజూరు చేయబడిన విద్యారాయితీలను యోగ్యతగల రాజకీయబాధితులకు కూడా-వారు తమ చదువును కొనసాగించదలచినచో- ఆ సౌకర్యాన్ని విస్తరింపజేయడానికి ప్రభుత్వం ఉద్దేశించింది.

'మహిళలు-సహకారం' పై అఖిలభారత సదస్సు

శ్రీమతి ఇందిరాగాంధీచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 24

"మహిళలు, సహకారం" అన్నఅంశాన్ని గురించి చర్చించడానికి అఖిల భారత సదస్సు ఈనెల 26న న్యూఢిల్లీలో ప్రారంభమౌతుంది. దేశములో యిటువంటిసదస్సును యేర్పాటుచేయడము యిదేమొదటిసారి. రేడియో సమాచారశాఖ మంత్రిశ్రీమతిఇందిరాగాంధి ప్రారంభోత్సవం జరుపుతారు. కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలు శ్రీమతి అచ్చమ్మ జె. మత్తాయ్ అధ్యక్షతవహిస్తారు. సమాజ వికాసం, సహకారశాఖల కేంద్రమంత్రి శ్రీ ఎస్.కె.డే, ఈనెల 26వ తేదిన ఈ సదస్సులో ప్రసంగిస్తారు.

దేశములో మహిళా సహకార సంఘాలు సుమారు 2400వున్నాయి. వీటిలో లక్షమందికి పైగా సభ్యులున్నారు. వీటి వాటాధనం సుమారు రు. 24 లక్షలు వుంటుంది. 1962-63 లో ఈ సహకార సంఘాలు రు. 75 లక్షలకు పైగా ఖరీదుచేసే వస్తువులను తయారుచేశాయి.

చెరుకు ఉత్పత్తిదారుల సంఘం

కేంద్ర ఆహారమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 24

కేంద్ర ఆహార-వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం హైదరాబాద్‌లో వున్నప్పుడు చెరకు ఉత్పత్తిదారుల సంఘంవారుకలిసి వుయ్యూరుచక్కెర ఫ్యాక్టరీ ప్రాంతంలో చెరుకు ఉత్పత్తి అధికమైన సమస్యను, 1958-59, 1959-60కాలాలకుగానుచెరుకుకు అదనముగా చెల్లించవలసిన డబ్బువిషయం వారికి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చెరుకు ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షులు శ్రీ వి.వి. కృష్ణారావు, వుయ్యూరు ఫ్యాక్టరీ ప్రాంత చెరుకు ఉత్పత్తిదారుల సంఘంఅధ్యక్షులు శ్రీ వి. విశ్వేశ్వరరావు (యమ్.ఎల్.ఎ). యమ్.ఎల్.ఎ శ్రీ యమ్. లక్ష్మణ స్వామి మంత్రిగారినికలిసిన ముఖ్యులు.

కార్మిక విద్యాప్రాథమిక కేంద్రంలో పరీక్షలు

హైదరాబాద్, మార్చి 24

కార్మిక విద్యాప్రాథమిక కేంద్రం ప్రభుత్వ ప్రమాణి అన్వితిలో ఐదవ జట్టులో శిక్షణపొందిన (26) కార్మికుల పరీక్ష మార్చి 5 వ తేదీన శ్రీ ఎస్.కె. వి. గుప్త కార్మికోపాధ్యాయుడుజరిపే శ్రీమతి పి. పీరప్ప సీనియర్ సిస్టర్ మరియు శ్రీమతి ఎల్. వేదరత్నమ్మ పరీక్షనమయంలో కూర్చుండి కార్మికుల ఉత్తర్వులవల్ల చాలా సంతసించిరి. కుటుంబనియంత్రణ పథకము, చిన్న మొత్తముల పొదుపు, ఒకేపరిశ్రమలో ఒకే కార్మికసంఘంకావాలి. కార్మికులకు సౌకర్యములు కల్పించుటయే వారికి బాధ్యతలలో ఎక్కువశ్రద్ధ వహించుటకు వీలుకలుగుననియూ కార్మిక విద్యవలన శాంతి మరియు నాగరికత పెంపొందుతున్నదనిచెప్పిరి. లంచగొండితనము దేశానికి నష్టము కలిగించుటయేగాక దేశాభివృద్ధికిగూడ కళంకము అని చెప్పినందుకు సీనియర్ సిస్టర్ శ్రీమతి పి పీరప్ప చాలాప్రసంగించారు. శ్రీమతి ఎల్ దేవరత్నమ్మ కార్మికులు ఉత్తరువులనువిని తృప్తిపడి 'కార్మిక విద్యవల్ల కార్మికులు కొద్దిగా మాట్లాడనేర్చారు. ఇంతకుపూర్వము వారిపోళ్ళకు తాళములు బిగించినట్టుండెను.' అన్నారు.

వివేకానంద కళాపరిషత్ కార్యవర్గ ఎన్నికలు

హైదరాబాదు, మార్చి 24

శ్రీ ఎమ్.వేంకటేశ్వరరావు అధ్యక్షతన బన్సీలాల్ పేటలోని కార్యాలయమున వివేకానంద కళా పరిషత్తు యొక్క నూతన సంవత్సర కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరిగినది.

యీ క్రింది కార్యవర్గము ఎన్నుకొనబడినది. అధ్యక్షులు: శ్రీ ఎస్.సోమదేవశాస్త్రి, ఉపాధ్యక్షులు శ్రీ ఎ బి. శేషవులు, ఎస్.సత్యపాల్, కార్యదర్శి పి. బి. అణ్ణన్, సహాయకార్యదర్శి పి.బి. భాష్యం శ్రీ హనుమంతరావు, సభ్యులు: పి. వేంకటాచార్యులు, పి.బి. బుచ్చినే కటాచార్యులు, కె. గోపాలకృష్ణశర్మ ఎమ్. వేంకటాచార్యులు, శ్రీమతి పి.బి.అండాల్ మొదలగువారు.

హాల్దియా ప్రాజెక్టు నిర్మాణం

పరిపూర్తికి కాలనిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 24

హాల్దియాప్రాజెక్టు నిర్మాణం ఎప్పటిలోగా పూర్తికావలసిందీ నిర్ణయించడము జరిగిందనీ, ఈ రేవును పంచకురాతోకలిపే ప్రధాన రైలుమార్గ నిర్మాణం ఇతరసౌకర్యాలకల్పనకంటె ముందుగా పూర్తికాగలదనీ కేంద్ర రవాణామంత్రి శ్రీ రాజ్‌బహద్దూర్ ఇక్కడజరిగిన రవాణా మంత్రిత్వశాఖ శాలూకు పార్లమెంటు సభ్యులఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘసమావేశములో తెలియజేశారు.

జాతీయ రహదారి (నెం. 6) నుంచి హాల్దియాకు రోడ్డునిర్మాణానికి సంబంధించి ప్రారంభ పరిశీలనలు పూర్తి అయ్యాయి. మట్టిప్రత్వడం, భూముల సేకరణలకు సంబంధించిన అచరాలను ఆమోదించే విషయం పరిశీలనలో ఉన్నది.

దేశంయొక్క ఈశాన్యప్రాంతంలో రోడ్డురవాణా సౌకర్యాల అభివృద్ధిని గురించి ప్రస్తావిస్తూ కేంద్రమంత్రి ఇందులోమిత్తం ఈ ప్రాంతంలో పర్యాటకులు పల్లికోరంగానికిచెందిన కంపెనీ ఆధీనంలో ప్రస్తుతం నూరు మోటారు వాహనాలు ఉన్నాయనీ, 1965-66 లో మరో 50 వాహనాలు తెప్పించుకోవాలని ఈ సంస్థ ఉద్దేశిస్తున్నదనీ ఈ ప్రాంతంలోని రోడ్లఅభివృద్ధి సరిహద్దు ప్రాంతాలలో రోడ్లు అభివృద్ధిరక్షణ అవసరాలవంటి ముఖ్యవిషయాలతో ముడిపడిఉన్నదనీ, ఈ అంశాలు దృష్టిలో ఉంచుకునే ఈ కార్యక్రమాలు అమలుజరపడం జరుగుతున్నదనీ అన్నారు ఒకరాష్ట్రంనుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్ళేమార్గాలలో ఈ వాహనాలపై ఏదో ఒకచోటమాత్రమే పన్ను విధింపు జరిగేలా చూచేవిషయం పరిశీలనలో ఉన్నదనీ, మద్రాసు-కేరళ మద్రాసు-మైసూరు మార్గాలలోతప్ప ఇతరప్రాంతాలలో అన్నిచోట్లా ఈ విధానం అమలుజరుగుతున్నదనీ కేంద్ర మంత్రి తెలియజేశారు.

పాట్నాలో గంగానదిపై నిర్మింపతలపెట్టిన వంతెనవిషయమై ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖకు అందజేయడం, ఈ వంతెనన్నిరాణానికి ముందు ప్రాధాన్యం ఇవ్వవలసిందని ఆర్థికమంత్రిత్వశాఖను కోరడం జరిగిందనికూడా కేంద్రమంత్రితెలియజేశారు.

దేశములో వినోదయాత్రా సౌకర్యాల అభివృద్ధికిగాను తీసుకోవలసిన చర్యలనుగురించి జరిగిన చర్చసందర్భముగా కొంతమందిసభ్యులు వినోదయాత్రాశాఖ ధాలలో విశుకుల బెడద తొలగించాలనీ ఆయా కేంద్రాలలో వస్తు విక్రయశాలలు నెలకొల్పాలనీ సూచించారు.

త్వరలో ఏర్పాటుకానున్న భారత వినోద యాత్రాభివృద్ధిసంస్థ ఈ కేంద్రాలలో వస్తు విక్రయశాలలు ఏర్పాటుచేస్తుందనీ, రవాణా సౌకర్యాలు కల్పిస్తుందనీ, కేంద్రమంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు.

ఎస్సెస్ (డాడ్) మార్చి 24

అపార కరుణాసముద్రుడు జగద్రక్షకుడు అయిన ఏసుప్రభువు కథలూ, గాథలు బైబిల్‌లో వున్నాయి. చదివిన వారందరికీ అవి అందు బాటులో ఉంటాయి. తేలికగా అర్థమవుతాయి. కాని, యీగ్రంథాన్ని చదవని వారికూడా ఆ భగవానుని కథలు తెలిసికొనే అవకాశం పళ్ళిమ జర్మనీలో వుంది. ఇటీవలనేనిర్మింపబడిన కాథలిక్ సంఘాల భవనంమీద వుంచే నాలుగు వేల విద్యుద్దీపాలలో ఆ దేవుని కథలు గాథలు కనిపిస్తాయి. వీధివెంట వెళ్ళే వ్యక్తికూడా ఎలాంటి ప్రయత్నమూ, ప్రయాసలేకనే యీఅంశాలను చదువుకొని, పదేపదే మననంచేసుకోవచ్చును.

ఈ నూతన విధానం పళ్ళిమ జర్మనీలో ఎందరినో ఆకర్షించింది. మరికొన్ని ఇతర నగరాలలో కూడా ఇదే విధానాన్ని ఎందుకు ప్రవేశపెట్టకూడదో అని ఒక యోచన.

ప్రఖ్యాతి చెందిన

"కాశ్మీర్ చిల్లీ"

అగ్గిపెట్టెలు అమ్మడానికి నిజామాబాద్ జిల్లాలో డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

వ్రాయండి:

వెంకటరమణ మాచ్ కంపెనీ

బైరాబాదు, హైదరాబాదు-4

ఫోన్ నెం: 33376.

(Kuchi)

బహిరంగ వేలం

నిజాం ప్రయివేట్ ఎస్టేట్‌కు చెందిన రెండు నిరుపయోగమైన బ్రాడ్‌గేజ్ బోగీ సెలూన్స్‌ను

6-4-1965 మంగళవారం

ఉ॥ 10-00 గం॥ లకు

నిజామ్స్ ప్యాలెస్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తర్వు ప్రకారం సికింద్రాబాద్ తిర్మల్‌గిరి మిలిటరీ రైల్వే సైడింగ్‌లో బహిరంగ వేలం ద్వారా అమ్మబడును.

రెండు బ్రాడ్‌గేజ్ బోగీసెలూన్స్ నిష్పక్షపాతమైన వాటిని విడిగా ప్రదేశంలో ఎక్కువ పాటదారుపేర అమ్మబడును. అమ్మకం నిబంధనలతో వివరణాత్మకమైన కరపత్రములు పంచబడుచున్నవి.

జె. మూసా & సన్స్ ఆక్షనీర్స్

దివాన్ దేవిడి, హైదరాబాద్-2 అంధ్ర

ఫోన్: 44111.

రేపే మధ్యాహ్నం 12-30 కు విడుదల

వీరోచిత సాహస కృత్యములతో ప్రతీకార చర్యలతో రోమ్‌నగరానికి వెలుగునిచ్చిన ఉత్తమ చిత్రం

ది ఫాల్ ఆఫ్ రోమ్

(తొటల్ స్కోప్ & ఈస్టుమన్ కలర్)

తా: కార్ల్ మోనర్, లోర్డానానూసియక్, ఇడాగల్లి, గెయిన్ కార్లో, సబ్రాటియ.

నిర్మాణం: మార్కో వికారికో

దర్శకత్వం: అంథోని డౌసన్

ప్యాలెస్- హైదరాబాద్.

శుక్ర, శని, ఆదివారము 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

అద్భుత ఆకర్షణ

బ్లాక్‌బోర్డు జంబుల్ డౌన్ అండ్ బౌటింగ్.

—హన్స్ పిక్చర్స్ రిలీజ్.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్

బేగంపేట- హైదరాబాద్-16.

మంచి స్థితిలోవున్న ఒక జీప్ విల్లీస్ స్టేషన్ వాగన్ అమ్మకమునకు గలదు. దరఖాస్తులు 15-4-65 వరకు ప్రిన్సిపాల్‌కు పంపవలెను. వ్యాన్ స్కూల్ ఆవరణలో ఉ॥ 10-0 నుండి సా॥ 4-0 మధ్య తనిఖీ చేసుకోవచ్చును.

ఆహ్లాదకరమైన ఆంధ్ర మాంసాహార భోజనమునకు

దయచేయండి:

బసంత్ హోటల్

అజంతా కూల్‌డ్రింక్స్ మేడపైన

రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

నాగర్‌కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కమేటి కార్యాలయము

జిల్లా మహబూబ్‌నగర్

ప్రకటన

NO. NGL/10/64. తేది: 23-3-65

సమస్త జనులకు ఇందుమూలమున హెచ్చరించుట మేమనగా రెవెన్యు డివిజనల్ ఆఫీసర్ కార్యాలయము నాగర్‌కర్నూలు వెనుకభాగమునందు గల శ్రీ మిడిదొడ్డి రాములు పః పుల్లయ్య పట్టెదారు సాకిన్ నాగర్‌కర్నూలు గారి ఖుష్కి భూమి సర్వేనెంబరు 868 లో నుండి 3 ఎకరములు మరియు శ్రీమతి ఆయిషాబీ జవుజే షేక్ బాలె పట్టెదారు సాకిన్ నాగర్‌కర్నూలుగారి ఖుష్కిభూమి సర్వే నెం. 866 లో నుండి 3 ఎకరములు వ్యవసాయ మార్కెట్ కమిటి యొక్క గోడౌన్ స్థాపన నిమిత్తము కొనుటకు నిర్ణయింపబడినది. కావున ఈ క్రయవిక్రయములలో ఎవరికైన ఏలాంటి ఆక్షేపణలు వున్నచో ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదినుండి (7) ఏడు రోజులలో చేర్‌మెన్ మార్కెటీ కమిటి నాగర్‌కర్నూలుగారికి వ్రాతమూలకముగా తెలుపవలెను. వ్యవధి ముగిసిన పిదప క్రయపత్రము మరియు రిజిష్టర్ చేయించుకొనబడును. తరువాత ఏలాంటి ఆక్షేపణలు చెల్లనేరవు.

ఇట్లు

(కె. జనార్దన్ రెడ్డి)

చేర్‌మెన్ మార్కెట్‌కమిటి,

నాగర్‌కర్నూలు, జి॥ మహబూబ్‌నగర్.

రేపు మధ్యాహ్నం 12-30కు గొప్ప ప్రారంభం

దేవికర్మాస్:

గంగా కి లహరేం

(ఈస్టుమన్ కలర్)

తా: ధర్మేంద్ర — సావిత్రి

కిషోర్‌కుమార్, కుమ్‌కుమ్, నజీర్‌హుస్సేన్, రెహమాన్, అజ, మాస్టర్ షాహిద్.

దర్శకత్వం: దేవికర్మ. సంగీతం: చిత్రగుప్త.

జిమ్ ఖుద్- (పర్‌కండిషన్డు) హైదరాబాద్.

రేపటి నుండి ఆదివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

2-4-65 నుండి

మోహన్ — ఔరంగాబాద్ | అమర్ ఛాయా — జాల్నా | రమేశ్ — నిజామాబాద్ | తీరందాజ్ — గుల్బర్గా

హైదరాబాద్ నుండి మఖ్‌దుం మొహియుద్దీన్, ఇఖ్‌బాల్ ఖురేషి, చంద్రశేఖర్ ముగ్గురు చిత్రాన్ని వినోదాత్మకంగా చేయుటలో ఉత్తీర్ణత గణించారు.

భక్ డిప్ ఫిలిమ్స్: 'చా చా చా'

తా: చంద్రశేఖర్, హెలెన్, ఎ. వి. రత్నాన్, బేలాబోస్, ఇఫ్‌తఖార్, ఓమ్‌ప్రకాశ్.

రేపు మ॥ 12-15కు నుండి ప్రారంభం

దిల్షాద్- హైదరాబాద్ అలంకార్- సికింద్రాబాద్

రేపటి నుండి ఆదివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30.

అడ్వాన్సు బుకింగ్:

దిల్‌షాద్ - (హైదరాబాదులో) ఉ॥ 11-00 నుంచి 1-00 వరకు.

మరియు విజయ-లాతూర్ ముకరమ్-జాల్నా

—దిల్షాద్ రిలీజ్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Gilkonda PrintingPress. Hyderabad (A P-)